# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 30, జులై 2024 16 పేజీలు






2వ పేజీలో...

# కరుణించిన గోదారమ్మ..!

## -ప్రమాద హెచ్చరికలన్నీ ఉపసంహరణ



2వ పేజీలో...

# విద్యుత్ ప్లాంట్ పునర్నిర్మాణం చేయండి

## - అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే కూనంనేని
## - శాసనసభలో సీపీఐ వాయిదా తీర్మానం


కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:

పవర్‌ప్లాంట్ నిర్మాణానికి అన్ని వసతులు పుష్కలంగా ఉన్నాయి. ఇక్కడే విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించాలి. బొగ్గు, నీరు, స్థలం అన్ని పుష్కలంగా ఉండటంతో పాటు కేటీపీఎస్‌లో ఎంతో అనుభవజ్ఞులైన అధికారులు కూడా ఉన్నారని అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే

# వృద్ధ దంపతుల ఆత్మహత్య

## వ్యవసాయ బావిలో దూకి భార్య, చెట్టుకు ఉరివేసుకుని భర్త

16వ పేజీలో...




























# విద్యుత్ ప్లాంట్ పునర్నిర్మాణం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

కూనంనేని సాంబశివరావు గళం విప్పారు. సింగరేణికి దాదాపు రూ.21 వేల కోట్లు బాకీ ఉంది. అక్కడ కార్మికులకు మాత్రం ఏ సౌకర్యాలు ఉండవు. శ్వేత పత్రంలో రూ.76 వేల కోట్లు విద్యుత్ బకాయిలు ఉన్నట్లు చూపారు. ఈ అప్పులు ఎందుకున్నాయి. సింగరేణికి ఎందుకు అప్పులు తీర్చలేకపోతున్నారు. విచారణ కమిషన్‌ను నియమించారు. విద్యుత్ రంగంలో జరుగుతున్న అవినీతితో పాటు ఇతర అంశాలు, సింగరేణికి సంబంధించిన అంశాన్ని కూడా దానికి జోడించి ప్రభుత్వం నుంచి విచారణ పరిధిలోకి చేర్చాలి. సింగరేణిని, విద్యుత్‌ను రెండింటిని కలిపి చూడాల్సిందే. ఎందుకు విద్యుత్ రంగం నష్టాల్లో ఉంది, ఈ నష్టాన్ని ఎలా భర్తీ చేయాలనే ఆలోచన చేయాలి. అప్పుడు సింగరేణి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జెన్కో సంస్థలో యాజమాన్య నిర్మాణ కార్మికులుగా తీసుకున్న 22 వేల మందికి పైగా ఉన్న ఆర్టిజన్లచే వెట్టి చాకిరీ చేయించుకుంటున్న వైనం గురించి వివరించారు. ఈ ఆర్టిజనర్లకు ఉద్యోగ భద్రత లేదని, సరైన వేతనాలు లేకపోవడం అక్రమ బదిలీలు లాంటి సమస్యల పరిష్కారానికి కోరుతూ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని ఈ అంశంపై చర్చకై వాయిదా తీర్మానం ఇచ్చారు.

# కరుణించిన గోదారమ్మ ..!

**-ప్రమాద హెచ్చరికలన్ని ఉపసంహరణ**

**-ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ ప్రజానీకం**

**-పునఃరుద్ధరణ అయిన రాకపోకలు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఎట్టకేలకు భద్రాచలం వద్ద గోదావరమ్మ కరుణించింది. గత వారం, పది రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలకు మేడిగడ్డ రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు చేరుకోవడంతో దిగువకు విడుదల చేయడం, అదేవిధంగా ఇంద్రావతి, తాలిపేరు, జంపన్నవాగు, పెద్దవాగు తదితర వాగులు ఉప్పొంగడంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ వచ్చింది. మూడవ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ప్రజలను అప్రమత్తం చేసి ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం భద్రాచలంకు హుటాహుటిన చేరుకుని పరిస్థితులను సమీక్షించి అదికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. గోదావరి పెరగడంతో భద్రాచలం పట్టణం చుట్టూరు వరద నీరు చేరడంతో జాతీయ రహదారులు అన్ని మూసుకుపోయి ద్వీపకల్పాన్ని తలపించింది. జలదిగ్భందంతో భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా వంటి రాష్ట్రాలకు సంబంధాలు తెగిపోయాయి. ఇదిలా ఉండగా శనివారం రాత్రి 11 గంటలకు 53.60 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం క్రమేపీ తగ్గుముఖం పడుతూ వచ్చింది. ఉదయం 6 గంటలకు 52.80 అడుగులకు చేరుకున్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 51 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా రాత్రి 9 గంటలకు 47.80 అడుగులకు చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. అదేవిధంగా సోమవారం రాత్రి 8 గంటలకు 43 అడుగుల దిగువకు గోదావరి నీట్టిమట్టం దిగి చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించారు. దీంతో ఏజెన్సీ ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ రహదారుల వెంబడి గోదావరి నీరు తొలగిపోవడంతో రాకపోకలు పునఃరుద్ధరణ అయ్యాయి. ఇదిలా ఉండగా గోదావరి ప్రవాహం ఎలా సమయంలో పెరుగుతుందో అంచనా వేయలేక అధికారులు ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలలోనే ఉండాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న ప్రజలకు భోజనం, వసతి, వైద్య సౌకర్యాలను కల్పించారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చరవాణి ద్వారా పునరావాస కేంద్రాల్లోని ఏర్పాట్లపై తలదాచుకున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సౌకర్యాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా .. అశోక్‌నగర్ కొత్తకాలనీ వద్ద కరకట్టకు గల స్లూయిస్‌ల గేట్లను ఇరిగేషన్ అధికారులు అనాలోచితంగా ఎత్తడంతో గోదావరి వరద నీరు వేగంగా అశోక్‌నగర్‌కొత్తకాలనీలోకి ప్రవేశించి ముంచెత్తిందని సీపీయం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హుటాహుటిన అధికారులు స్లూయిస్ గేట్లను మూసి వేసి, వరద నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. గోదావరి వరద ముంపుకు గురైన చప్టా, దిగువ, అశోక్‌నగర్‌కొత్తకాలనీ తదితర కాలనీల వద్ద పంచాయతీ అధికారులు యుద్ధప్రాతిపదికన పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఏది ఏమైనా గోదావరి తగ్గుముఖం పట్టడంతో ఏజెన్సీ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న స్వరూప

**బేబీమూన్ హైస్కూల్‌కు ప్రశంసలు**





**ఖమ్మం, జులై 29, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలోని బేబీమూన్ హైస్కూల్లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న చేరుకుపలిలన స్వరూప ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్రనాయకులు దివంగత శేష్‌కుమార్ పేరిట ప్రధానం చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బల్లేపల్లిలోని నిర్మల స్కూల్ కరస్పాండెంట్, శేషుకుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా బేబీమూన్ పాఠశాలలో పనిచేస్తున్న జి.రమాదేవి,పి.స్వరూప ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. రమాదేవి 2000 సంవత్సరంలో పాఠశాలలో చేరి ఇప్పటికి తమ వృత్తిని కొనసాగిస్తున్నారు. జి.రమాదేవి బేబిమూన్ పాఠశాల విద్యార్థికావడం గమనార్హం. పి.స్వరూప 2009 సంవత్సరంలో చేరి గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా తన సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేబీమూన్ హైస్కూల్ కరస్పాండెంట్ కేశ వీరన్న, డైరెక్టర్ కేస భాస్కర్ సహాయ సహకారంతో ఇంతకాలం సేవలు అందించగలమని తెలిపారు. ఈ సందర్భంగా వారిని కరస్పాండెంట్ వీరన్న, డైరెక్టర్ భాస్కర్ అభినందించారు.



# కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:**

ఖమ్మం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా...? వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయలు ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్‌లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హాస్టల్ వార్డెన్ తులసిదాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని స్పష్టీకరణ**

**కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:**





కామేపల్లి మండలం పొన్నెకల్, బర్లగూడెంలో ఇటీవల మరణించిన గింజల వెంకటనారాయణరెడ్డి, మాలోత్ తేజ, బి.శంకర్, బి.మాలుకు కుటుంబాలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మాలోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ మాలోత్ సరిరామ్ నాయక్, మాజీ సర్పంచ్ మున్నా నాయక్, ఉప సర్పంచ్ బాబు, బాలు, ప్రేమ్ కుమార్, ఆలోత్ మోహన్, సంత్య, లచ్చిరాం, సురేష్, రమేష్, లక్ష్మ, వల్లభనేని అశోక్, నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మొబైల్ ఫోన్ అందచేస్తున్న పోలీసులు

నేలకొండపల్లి, జూలై 29 (ప్రభాతవార్త):



ఇటీవల రాజేశ్వరపురం గ్రామంకు చెందిన ఆలకుంట బుజ్జిబాబు తన మొబైల్ ఫోన్ పోయిందని మీసేవ ద్వారా పోలీసు స్టేషన్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. అట్టి మొబైల్ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు ట్రేస్ అవుట్ చేసి పట్టుకున్నారు. సదరు మొబైల్ ఫోన్ (ఒప్పో ఏ79,5జి)ను సోమవారం బాధితుడు ఆలకుంట బుజ్జిబాబుకు నేలకొండపల్లి ఎస్‌హెచ్‌వో, ఏఎస్సై కోడెత్రాచు అందచేసారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్స్ రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లను సన్మానించిన మంత్రి తుమ్మల




సత్తుపల్లి, జూలై 29, (ప్రభాతవార్త):

సత్తుపల్లి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్‌లుగా ఇటీవల ప్రభుత్వం నూతనంగా నియమించబడిన దోమ ఆనంద్‌బాబు, భాగం నీరజలు వ్యవసాయశాఖ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాద పర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరి ఛైర్మన్‌లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాధరంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు అవసరమైన పనులను చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. పధవులు ముఖ్యం కాదని, మన హాయంలో మనం ప్రజలకు ఏం చేశాం అనేది ముఖ్యమని అది తెలుసుకొని మనం ముందుకు వెళ్లాలని అన్నారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు తదితరులున్నారు.

## మంత్రి బండిని కలిసిన పాలకొల్లు

సత్తుపల్లి, జూలై 29, (ప్రభాతవార్త):



మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కరీంగనర్‌లోన ఆయన స్వగృహంలో సోమవారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.సంజయ్ శ్రీనివాస్‌తో కొద్ది సేపు ముచ్చటించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఖమ్మం జిల్లా పర్యటకు రావాలని మంత్రి బండి సంజయ్‌నుకోరారు. తప్పకుండా వస్తానని హామీ ఇచ్చినట్లు పాలకొల్లు శ్రీనివాస్ తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య

కల్లూరు, జూలై 29, (ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణ (28) కుటుంబ కలహాల నేపథ్యంలో మృతిచెందాడు. ఎస్సై షాకీర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాల మేరకు మనస్థాపానికి గురైన కృష్ణ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, తండ్రి రామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

## బ్యానర్ కట్టిన వారి కోసం అన్వేషణకు ఆదేశం

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 29, (ప్రభాతవార్త

వరంగల్ ఎంజిఎం ఆస్పత్రి సూపరిటెండెంట్ వి.చంద్రశేఖర్ ఇటీవల బదిలీ అయిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నెల 26న రాత్రి ఎంజిఎం సూపరిటెండెంట్‌ను కించపరుస్తూ గేటుకు బ్యానర్ కట్టి ప్రదర్శించడాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బ్యానర్లు కట్టిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ అన్వర్ ఆదేశించినట్లు సమాచారం.

## కాంట్రాక్టు కార్మికులకు ప్రమాదబీమా ప్రయోజనం



రుద్రంపూర్, జూలై 29 - (ప్రభాతవార్త):

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లకు ప్రమాదబీమా ప్రయోజనం కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులతో ఏరియా జీఎం శాలెంరాజు సమావేశమయ్యారు. సీఎండీ బలరాం నాయక్ ఆదేశానుసారం ఏరియా జీఎం మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులకు ప్రమాదబీమా వర్తించడం కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు విద్యానగర్ కాలనీ బ్రాంచ్ అధికారులతో ఏరియాలోని జీఎం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... కాంట్రాక్టు వర్క్‌మెన్స్ అందరికీ నెలసరి జీతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఖాతా కలిగి ఉండేలా చూడాలని, అలా బ్యాంకు ఖాతా కలిగి ఉన్న ప్రతీ సింగరేణి కాంట్రాక్టు వర్క్‌మెన్ అందరికీ నెలసరి జీతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఖాతా కలిగి ఉండేలా చూడాలని, అలా బ్యాంకు ఖాతా కలిగి ఉన్న ప్రతీ సింగరేణి కాంట్రాక్టు కార్మికుడికి రూ.30 లక్షల ప్రమాద బీమా ప్రయోజనం అర్హత కలిగి ఉంటారని అన్నారు.

**– కాంట్రాక్టు కార్మికులకు అందిస్తున్న బీమా ప్రయోజనాలు....**

1. ప్రమాదంలో ఒప్పంద కార్మికుడు మరణించిన పక్షంలో రూ.20 లక్షల బీమా సొమ్ము అందజేత.
2. అలాగే డెబిట్ కార్డుని నెలలో ఒక్కరోజు ఉపయోగిస్తే రూ.10 లక్షల అదనపు బీమా.
3. శాశ్వత పూర్తి ప్రమాద వైకల్యం సంభవిస్తే రూ.20 లక్షల బీమా సదుపాయం
4. శాశ్వత, పాక్షిక ప్రమాద వైకల్యం సంభవిస్తే రూ.20 లక్షల బీమా చెల్లింపు
5. ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి పిల్లల చదువుల కోసం రూ.4 లక్షల ఆర్థిక సాయం
6. ఉద్యోగి అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్న పక్షంలో రోజుకు రూ.వెయ్యి చొప్పున 15 రోజులు అందజేస్తారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇస్తామని హెచ్‌డీఎఫ్‌సీ బానయంకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, డీజీఎం పర్సనల్ బి.శివకేశవరావు, జీకేవోసీ పీవో శ్రీరమేష్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ ప్రదీప్, బ్రాంచ్ అకౌంట్ ఆఫీసర్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బాధితునికి సెల్‌ఫోను అప్పగింత

బోనకల్, జూలై 29, (ప్రభాతవార్త



సెల్‌ఫోను పోగొట్టుకుని బాధపడే వారి కోసం తెలంగాణ పోలీసు ఆధ్వర్యంలో కొత్త యాప్‌ని క్రియేట్ చేసి మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయడం జరుగుతుంది. మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన భూకానయ శ్రీను కుమారుడు హైదరాబాద్‌లోని జెఎన్‌టియులో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ఈనెల 16న పరీక్ష రాసే సమయంలో పరీక్ష కేంద్రం బయట తనబ్యాగులో సెల్‌ఫోను పెట్టి పరీక్ష రాసేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చాక బ్యాగులో ఉన్న సెల్‌ఫోను చోరికి గురైంది. అదేరోజు బోనకల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసు పోర్టల్ సిఐఈఆర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్‌ఫోను ట్రేస్ చేసి సోమవారం ఎస్ఐ మధుబాబు చేతులు మీదుగా బాధితునికి అందజేశారు. ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగిలించిన సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్ఐ మధుబాబు తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్‌లైన్ ద్వారా మీ సేవలో చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను పోగొట్టుకున్న సెల్‌ఫోను తిరిగి తనకు దక్కడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సెల్‌ఫోను పోగొట్టుకున్న 14 రోజులకు పోలీసులు చాకచక్యంగా ట్రేస్‌చేసి బాధితునికి అప్పగించి శభాష్ అని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సువర్ణబాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, కానిస్టేబుల్ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం



కారేపల్లి, జూలై 29, (ప్రభాతవార్త :

వైద్య చికిత్స కోసం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్ళగా ఆ ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డ ఘటన సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం.... మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామానికి చెందిన పూసలూరి మాణిక్యమ్మ ఆర్యోగ్యం బాగా లేకపోవడంతో వైద్యం కోసం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్ళిన క్రమంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంటిలోకి చొరబడ్డారు. సోమవారం ఉదయం ఇరుగు పొరుగు వ్యక్తులు చోరీ సంఘటన సమాచారం తెలుసుకొని ఇంటి యజమానికి ఫోన్‌లో తెలిపారు. ఇంటి పక్కనే ఉన్న ఆంజనేయస్వామి గుడిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలిస్తే దొంగల ఆచూకీ లభించే అవకాశం ఉంటుంది. చోరీ ఘటనపై ఇంటి యజమాని బంధువు పోలీసులకు ఫిర్యాదు చేయగా కారేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

## టేకులపల్లిలో కార్గోసేవలను సద్వినియోగం చేసుకోవాలి



టేకులపల్లి(ఇల్లెందు టౌన్), (ప్రభాతవార్త):

టేకులపల్లి మండల ప్రజలు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు టీఎస్ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎం.దేవేందర్‌అన్నారు.సోమవారంటేకులపల్లికార్గో కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ తక్కువ ఛార్జీతో వేగంగా, భద్రంగా పార్శిల్స్ ను గమ్యస్థానాలకు చేర్చబడుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాలకు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

## రైతులు భద్రతా సూత్రాలు విద్యుత్ పొదుపు పాటించాలి: డిఇ



జూలూరుపాడు, జూలై 29 - (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వినోభానగర్ గ్రామంలో సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ నందయ్య మాట్లాడుతూ... విద్యుత్‌శాఖ పొలం బాట ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని రైతులు భద్రత సూత్రాలను, విద్యుత్ పొదుపును పాటించాలని కోరారు. వంగిన స్తంభాలను సరిచేయడం విరిగిన లేదా ప్రమాదభరితంగా ఉన్న స్తంభాలను మార్చడం కిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న లూజు లైన్లను సరిచేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ మోటార్ల వదనద రైతులు అప్రమత్తంగా ఉండాలని, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్లను వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ యాసిన్, ఏఈలు సతీష్, పాల్గొన్నారు.




# గౌతమి నంది పురస్కారం అందుకున్న త్రిపుర శ్రీ శివానంద

*భూపాలపల్లి, జూలై29, ప్రభాతవార్త*

భరతనాట్యం విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన త్రిపుర శ్రీ శివానందకు, గౌతమి నందిపురస్కారం 2024కు ఎంపిక కాగా ఆదివారం హైదరాబాద్‌లో అందుకున్నారు. విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి శ్రీ గోమేశ్వర గో సంరక్షణ సమితి సంయుక్త అధ్వర్యంలో హైదరాబాద్ త్యాగరాయ గాన సభ ఉత్తమ భరత నాట్యం విభాగంలో భూపాలపల్లి పట్టణంకు చెందిన త్రిపుర శ్రీ శివానందకు పురస్కార రాజపత్రం గౌతమి నంది అవార్డును గెలుచుకున్నది. ఈ అవార్డుకు ఎంపికైన త్రిపుర శ్రీ శివానంద



హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించగా దైవాజ్ఞశర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో కూచిపూడి కళాకారిణి ఉజ్వల, బుల్లితెర నటుడు సూర్యబాయ్, బుల్లితెర నటి హంస తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భూపాలపల్లి సింగరేణిలోని స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న పోతుగంటి స్వేత, తండ్రి వల్లూరు శివానందల కూతురు త్రిపుర శ్రీ శివానంద పట్టణంలోని బిట్స్ పాఠశాలలో 4వ తరగతి చదువుతుండగా భరతనాట్యంలో తన ప్రావీణ్యంను చాటుతున్నారు. భూపాలపల్లి ప్రాంతంకు చెందిన త్రిపుర శ్రీ శివానంద ఉత్తమ భరత నాట్యం అవార్డు ఎంపిక కావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ కేంద్రంలో గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యమైంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్సై విజయలక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు కాషాయ రంగు దుస్తులు ధరించి ఉన్నాడని, వయస్సు సుమారు 70 సంవత్సరాలు ఉండగా తెలియజేశారు. వృద్ధుని పేరు అప్పన్న అని, గత కొంతకాలం క్రితం మల్లూరు గుట్ట వద్ద నుంచి ఇక్కడకు వచ్చి రామాలయం వద్ద, పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని వెల్లడించారు. మృతుడికి సంబంధించిన కుటుంబీకులు, తెలిసిన వారు 8712682160ను సంప్రదించాలని ఎస్సై విజయలక్ష్మి కోరారు.

## వరద బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

*సారపాక, ప్రభాతవార్త :*




సీపీయం అనుబంధం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపహాడ్ మండల కమిటీ సమావేశం సోమవారం సారపాకలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఇటీవల కురిసిన వర్షాలకు రెండు సార్లు వచ్చిన గోదావరి వల్ల లోతట్టు ప్రాంతం ముంపు గ్రామాలకు గోదావరి నీళ్లు ఇళ్లలోని రావడం వలన ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, అదేవిధంగా గోదావరి వరదలకు రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, మోతె గ్రామం సారపాక, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం, సోంపల్లి ప్రాంత రైతుల పొలాలు గోదావరిలో మునిగాయని, ఈ రైతులకు ప్రభుత్వ అధికారులు, వరద పట్టిన భూములను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి భయ్యా రాము, కమటం మరియమ్మ, కుంజా రాంబాబు, పాండయ్య, జీవన్, పాలక రమాదేవి, శ్రీరాములు, రావులమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## కామ్రేడ్ లింగన్న ఆశయాలు సాధన కోసం పోరాడుదాం

**-సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ లింగన్న ఆశయ సాధన కోసం పోరాడాలని ఆ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు వై.ఎస్.రెడ్డి పిలుపునిచ్చారు. కామ్రేడ్ లింగన్న 5వ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బూర్గంపహాడ్ మండలం మోతె గ్రామంలో జగన్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి మాట్లాడుతూ .. కామ్రేడ్ లింగన్న 2019 రోళ్లగడ్డలో సేద తీరుతున్న సమయంలో పట్టుకుని అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికి పోలీసులు చుట్టుముట్టి నిర్దాక్షిణ్యంగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని అన్నారు. లింగన్న తన జీవితం మొత్తం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ గడిచారని, వైద్య, వైద్యం, రవాణా, విద్యుత్ సౌకర్యాల కోసం కొట్లాడారని అన్నారు. కావున్న ఆశయాల సాధనలో అందరూ పోరాడాలని కలిసి రావాలని, అప్పుడే ఆయనకు ఇచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ సమావేశంలో ఈడమ రాజు, బుగ్గ రామకృష్ణ, భద్రయ్య, ముత్తయ్య, భీముడు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన టిఎంజేయు

*భూపాలపల్లి రూరల్, జూలై 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాళేశ్వరం పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కవరేజికి వచ్చిన ఓ జర్నలిస్ట్‌పై చేసిన వ్యాఖ్యలను, దురుసుగా ప్రవర్తించిన తీరును తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించారు. సోమవారం భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఎస్‌జేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి జల్లి రమేష్, రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ..కాళేశ్వరం సందర్శనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గత శుక్రవారం పర్యటించిన నేపథ్యంలో కవరేజ్‌కి వచ్చిన జర్నలిస్ట్‌పై దురుసుగా ప్రవర్తించడం బాధకరం అన్నారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు పాటుపడుతుంటే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హోదా మరిచి జర్నలిస్టులను చులకనగా చూడటాన్ని జర్నలిస్ట్ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సదరు జర్నలిస్ట్ పై జగదీష్ రెడ్డి చేసిన వాఖ్యాలను భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్ట్‌ల ఆగ్రహానికి గురికాక తపపదని హెచ్చరించారు. అదేవిధంగా అసెంబ్లీలో జర్నలిస్ట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన జర్నలిస్టుల పక్షాన నిలిచిన కొత్తగూడెం టీఎస్‌జేయు కూనంనేని సాంభశివరావుకు టీఎస్‌జేయు పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. టీఎస్‌జేయు నాయకులు మారెపెల్లి చంద్రమౌళి, కనుకుల దేవేందర్, శేఖర్ నానీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

*గార్ల, జూలై29 ప్రభాతవార్త:*

మేజర్‌గ్రామపంచాయితీ గార్ల మండల కేంద్రంలో దోమల నివారణకు ప్రత్యేక అధికారులు ఆదేశాల మేరకు గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో సోమవారం ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నందున దోమల నివారణకు ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేదుకు పంచాయితీ సిబ్బందికి సహకరించాలని కార్యదర్శి కిషన్ కోరారు. చెతావెదారంను రోడ్లపై పడవేయకుండా పంచాయితీ చెత్తాబండిలో వేసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. రాత్రిపూట దోమతెరలను వాడి దోమల కుట్టకుండా వాటి భారినుండి కాపాడుకోవాలని సూచించారు.




## మండల కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నాయకుల అసమ్మతిసెగ

*గార్ల, జూలై29 ప్రభాతవార్త:*



మండల కాంగ్రెస్‌పార్టీలో పొగలేనిదే మంట రాదనే చందంగా కొన్నిరోజులుగా వర్గపోరు నడుస్తు అసమ్మతి వాదుల కోపం రగులుతూ ఎట్టకేలకు అసమ్మతి సెగలు బయట పడ్డాయని ఈసమావేశం స్పష్టంగా కనపడుతు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుంది. మండల పరిధిలోని కాంగ్రెస్‌పార్టీ సీనియర్, జూనియర్ నాయకులు ఏకమై మండల పరిధి పుల్లూరులో ఒకచోట సమావేశమైనట్లుగా, ఈసందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక ఇల్లందు నియోజకవర్గంలోని మండలంలో ఒక్కరే ఆదిపత్యం చెలాయిస్తున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు మండలంలోని సీనియర్, జూనియర్ అనితేడా లేకుండా ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త జెండామోస్తు సైనికుడిలా కృషి చేసి గెలుపుకు కారకులైనారని ఒక్కరిసొత్తుకాదని సమావేశంలో నాయకుల వాదన నడిచినట్లు తెలుస్తుంది. ఎంతో కాలంగా కాంగ్రెస్‌పార్టీనే నమ్ముకొని అధికారంలో లేకున్నా పార్టీలు మారకుండా పార్టీ అడుగుజాడల్లో నడుస్తు కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటు ఎన్నో అడ్డంకులను ఆటుపోటులను తట్టుకుంటు పార్టీ బలోపేతానికి కృషి చేశామని, పార్టీలో ఒంటెద్దు పోకడలతో పార్టీ ప్రజల్లో బలహీనపడి రానున్న స్థానిక ఎన్నికలలో అపజయాలపాలు కావచ్చని దీంతో పార్టీ మరింత అప్రతిష్టపాలవుతుందని సమావేశంలో చర్చలు జరిగినట్లు, ఈవిషయమై స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, రాష్ట్రనాయకుల దృష్టికి తీసుకుపోవాలని సమావేశంలో తీర్మాణం చేసుకున్నట్లు తెలుస్తుంది.

## వాహనదారులకు పండ్లు గడిచిన తప్పని తిప్పలు

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి :*



మండల కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ సమీపంలో వర్షాలు పడగానే రైతుల పొలం లాగానే కనిపిస్తుంది. కానీ రోడ్డుత హుజురాబాద్ - కాజీపేట నుంచి హనుమకొండ వచ్చే రాకపోకలకు అంతరాయం కలుగుందని అలాగే దామెర చింతలపల్లి సోమదేవరపల్లి హనుమకొండకు హుజురాబాద్‌కు ఎల్కతుర్తికి నిత్యం వెళ్ళే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వాహనదారులు తెలియజేస్తున్నారు. చింతలపల్లి నుంచి ఎల్కతుర్తి వరకు మంచి రోడ్డు సౌకర్యం ఉన్న కనీసం 150 మీటర్లు ఉన్నప్పటికి ఏండ్లు గడుస్తున్నా ఆర్ అండ్ బి అధికారులు రాజకీయ నాయకుల నిర్లక్ష్య వైఖరి చేస్తున్న విధానంపై ప్రజలు వాహనదారులు తీవ్రంగా మండిపడుతున్నట్లు వారు తెలియజేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిని సారించి రోడ్డు వేయించాలని ప్రజలు మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంట్రాక్టు కార్మికుల బాధలు తెలిసిన వ్యక్తి సింగరేణి సీఎండీ

- కాంట్రాక్టు కార్మికులకు తప్పకుండా 22 జీవోను అమలు చేయాలి
- ఘనంగా సింగరేణి సీఎండీ బలరాం జన్మదిన వేడుకలు




రుద్రంపూర్, జూలై 29 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ సీఎండీ కాంట్రాక్టు కార్మికుల శ్రేయస్సు కోరుతున్నారని, అందరి బాధలు తెలిసిన వ్యక్తి మన సీఎండీ అని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు గూడెల్లి యాకయ్య అన్నారు. సింగరేణి సీఎండీ బలరాం జన్మదిన వేడుకలను సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏజీఎం సివిల్ రామకృష్ణ పాల్గొని సీఎండీ చిత్రపటానికి పూలగుచ్ఛం అందజేసి అందరితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఏజీఎం సివిల్ మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులను సింగరేణి అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఇందులో భాగంగానే కాంట్రాక్టు కార్మికునికి ఇన్సూరెన్స్ రూ.30 లక్షలు, కాంట్రాక్టు కార్మికుడితో పాటు కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని సంకల్పించారని అన్నారు. మీరంతా సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం సంఘం ఉపాధ్యక్షుడు యాకయ్య మాట్లాడుతూ... వెంటనే 22 జీవోను అమలు చేయాలని సీఎండీపై మేమంతా కొండంత ఆశతో ఉన్నామని, తిరిగి వచ్చే పుట్టినరోజు నాటికి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచి మాకు తీపి కబురు అందజేస్తారని కోరుతున్నామన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుకూలంగా ఉందని అన్నారు. రుద్రంపూర్ వాటర్ సప్లై వర్కర్స్, రుద్రంపూర్ సివిక్ వర్కర్స్, ధన్బాద్ సివిక్ వర్కర్స్, గౌతంపూర్ సివిక్ వర్కర్స్, గార్డెన్ వర్కర్స్, ఎస్‌టీపీ వర్కర్స్, బంగ్లాస్ డీఎల్ఆర్‌లు, సీహెచ్‌పీ రోడ్ క్లీనింగ్ వర్కర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాధిక్, మోతీలాల్, షకీల్, ఇబ్రహీం, బాషా, విజయ్, చిన్ని, రవికాంత్, లతా, చిట్టిస్వామి, రాంబాబు, మంగ తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలను సంరక్షించుకోవాలి: సీఎండీ బలరామ్



కొత్తగూడెం సింగరేణి, జూలై29 - ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని సింగరేణి సీఎండీ బలరామ్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా సోమవారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని సింగరేణి భవన్‌లో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

# కార్మిక వర్గానికి కనీస వేతన చట్టం అమలు చేయాలి

- మోడీ, రేవంత్ సర్కార్ బడ్జెట్‌లో కార్మికులకు మొండిచేయి చూపారు- నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికలోకం గళమెత్తాలి
- ఘనంగా ఏఐటీయూసీ జూలూరుపాడు మండల మహాసభ- ఏఐటీయూసీ జిల్లాగౌరవ అధ్యక్షుడు ఎస్‌కే సాబీర్‌పాషా






జూలూరుపాడు, ప్రభాతవార్త: కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత, అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ఏఐటీయూసీ 6వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల పెట్టిన బడ్జెట్‌లో దేశంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనకరంగా ఒక్కరూపాయి కూడా నిధులు ఇవ్వలేదని, మనిషి జీవించాలంటే కనీస వేతనం రూ.26 వేలు ప్రతీ నెలా ఇవ్వాలన్న సుప్రీంకోర్టు ఆదేశం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ చట్టం అమలుకు ఎందుకు పాలకులు చేయరని ప్రశ్నించారు. కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదానీ, అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు కనీస నిధులు కేటాయింపులు జరపలేదని, సంఘటిత రంగంలో రాష్ట్రంలో 2 కోట్ల మంది కార్మికులు ఎలాంటి ప్రయోజనం లేకుండా చేశారని, కనీస వేతనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి లాంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని అన్నారు.

అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్‌లు మాట్లాడుతూ... కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత అనేక పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పోరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతో పాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికవర్గం పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ మహాసభలో సీపీఐ వైరా డివిజన్ కన్వీనర్ ఎర్రబాబు, చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, గోనె మణి, నాగులన మీరా, బానోత్ పార్వతి, భూక్యా లలిత, గార్లపాటి వీరభద్రం, వల్లమల్ల సామేలు, వల్లం వీరభద్రం, ముదిగొండ లక్ష్మీ, పత్తిపాటి యోహాను, ఊడల శ్రీను, కొట్టి శ్రీను, బలుగూరి నరసింహారావు, కరీముల్లా, కత్తి గోపి, భూక్యా లలిత పాల్గొన్నారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేసి తాగునీటిని అందించండి





కొత్తగూడెం టౌన్, జూలై 29 - ప్రభాతవార్త: కిన్నెరసాని పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటిని అందించాలని సీపీఐ కౌన్సిలర్లు కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాల ఆదేశానుసారం కిన్నెరసాని పైప్ పగిలిన ప్రాంతాన్ని సీపీఐ కౌన్సిలర్ల బృందం సోమవారం నాడు సందర్శించి తగు సూచనలు చేశారు. ఈరోజు సాయంత్రం వరకు లీకేజీ పనులు పూర్తి చేసి త్వరితగతిన కిన్నెరసాని నీరు అందించాలని అధికారులను కోరారు. త్వరగా ఆరే వరంగల్ సిమెంట్ తెప్పించి లీక్ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, మాచర్ల శ్రీను, బోయిన విజయ్‌కుమార్, పోలోజు సత్యనారాయణ చారి, కందుకూరి ఈశ్వర్, మహ్మద్ యూసుఫ్ పాల్గొన్నారు.

# జగ్గుతండాలో వైద్య శిబిరం



లక్ష్మీదేవిపల్లి, జూలై 29 - ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వోల సూచనల మేరకు మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మైలారం పంచాయతీ శివారు జగ్గుతండాలో డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు పరీక్షించి చిన్నచిన్న వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి రకరత నమూనాలు సేకరించి కొత్తగూడెంలోని టీ హబ్ సెంటర్‌కు పంపించారు. అనంతరం డాక్టర్ స్వప్న గ్రామస్తులకు వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే మలేరియా, డెంగ్యూ జ్వరాలపై అవగాహన కల్పించారు. జ్వరాలు, దోమల వలన రావడం జరుగుతుందని, అందరూ కూడా ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతీ మంగళవారం, శుక్రవారం ఇంటిలో ఉన్న గాబులు, సిమెంట్ తొట్లు, డ్రమ్ములు శుభ్రంగా కడిగి ఆరబెట్ట తర్వాత కొత్తనత నీళ్ల పట్టుకోవాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఎల్‌టీ శివప్రకాష్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, సబ్ సెంటర్ సిస్టర్లు, ఆశాలు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయండి

చండ్రుగొండ, జూలై 29 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చండ్రుగొండలోని మొండికుంటలో ఉన్న వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ కింద 14 వ్యవసాయ మోటార్లు ఉన్నాయి. అధికారులు సత్వర చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయించాలని రైతులు గంగారపు సత్యనారాయణ, ఎండీ అజ్గర్, ఎండీ ఇలియాజ్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, బోగి కోటయ్య, నాగేశ్వరరావులు కోరుతున్నారు.

# భక్తుల ఇబ్బందులు తీర్చాలని కలెక్టర్‌కు వినతి

లక్ష్మీదేవిపల్లి, జూలై 29 - ప్రభాతవార్త: మొర్రేడు రెండవ వంతెన నిర్మాణం వల్ల ప్రశాంత్‌నగర్, శ్రీనగర్ పంచాయతీ ప్రజలు, పాఠశాలలకు వచ్చే విద్యార్థులు దేవాలయాలకు వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులను మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ జాతీయ రహదారుల అధికారులతో త్వరలో సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఆశావర్కర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



కొత్తగూడెం అర్బన్, జూలై 29 - (ప్రభాతవార్త): ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం అమలు చేయాలని, చట్టబద్దమైన సౌకర్యాల అమలు కోసం హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను ఇండ్లకు వెళ్లి అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మచారి, ఏజే రమేష్‌లు ఖండించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే విమర్శిస్తుందని సీఐటీయూ విమర్శించింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన 8 నెలలు అవుతున్న కార్మిక సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని సీఐటీయూ పేర్కొంది. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అరెస్టులు మార్గాన్ని ఎన్నుకోవడం పట్ల సీఐటీయూ నిరసన వ్యక్తం చేసింది. అన్నపురెడ్డిపల్లి, అశ్వాపురం, ములకలపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెంలో అరెస్టులు చేసిన ఆశా వర్కర్లను వారిని వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా ధర్నాలో పాల్గొనే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో వంట కార్మికులకు ముప్పు



కొత్తగూడెం అర్బన్, జూలై 29 - (ప్రభాతవార్త): సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో వంట కార్మికుల పొట్టలు కొట్టే విధానాన్ని విరమించుకోవాలని, ఈ నెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... సీఎం రేవంత్‌రెడ్డి హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులతో చర్చించి సెంట్రలైజేషన్ కిచెన్ విధానంతో కొడంగల్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పడం వల్ల రాష్ట్రంలో 54000 పాఠశాల వంట కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టేందుకు సిద్ధమైనట్లుగా ఉందని అన్నారు. 22 సంవత్సరాలుగా ఈ పథకం ద్వారా వంటలు చేస్తూ విద్యార్థులకు సొంత డబ్బులు పెట్టి, పాఠశాలలో వంటలు చేస్తూ వంట బిల్లులు వచ్చినప్పుడు తీసుకొని, నాణ్యమైన భోజనం అందిస్తూ అనేక ప్రభుత్వాలు వచ్చినా ప్రైవేటీకరించకుండా చూస్తూ కార్మికులకు న్యాయం చేయాలని చూశారు పాఠశాల వంట కార్మికులు చేసిన అనేక పోరాటాలలో స్వయంగా రేవంత్‌రెడ్డి కూడా పాల్గొని సంఘీభావం తెలపడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో ఒక్క వంట కార్మికురాలికి అన్యాయం చేయమని, ఎవరినీ తొలగించకుండా జీవో కూడా తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమలయ్య, జి.నగేష్, మల్లికార్జున్, విజయలక్ష్మీ, ప్రభావతి, మంగ, పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమిలో పోడు చేస్తే కఠిన చర్యలు - రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు

జూలూరుపాడు, జూలై 29 - (ప్రభాతవార్త): అటవీ భూముల్లో చెట్లు నరకడం, భూమిని చదును చేయడం, పోడు చేయడం చట్టరీత్యా నేరమని చేసిన వారిపై అటవీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ జి.ప్రసాదరావు హెచ్చరించారు. సోమవారం జూలూరుపాడు రేంజ్ పరిధిలోని వినోభానగర్ బీట్ చీమలపాడు రిజర్వు ఫారెస్టులో వినోభానగర్ గ్రామానికి చెందిన ఆంగోత్ బాలకృష్ణ డోజర్ ద్వారా అటవీ భూమిలో చెట్లు నరికి చదును చేయిస్తుండగా రేంజ్ సిబ్బంది డోజర్‌ను పట్టుకొని సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఎవరైనా ఏ విధమైన చర్యల ద్వారా కొత్తగా పోడు చేయవద్దని, చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి ప్రసాదరావుతో పాటు ఎఫ్‌బీవోలు రేఖ, రవి, వెంకటేశ్వర్లు, ఎఫ్ఎస్‌వో సలీం, హనుమంతు, మట్టయ్యలు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించిన రేంజ్ అధికారి



జూలూరుపాడు, జూలై 29 - (ప్రభాతవార్త): వన్యప్రాణుల ప్రాధాన్యతపై సోమవారం అటవీ రేంజ్ అధికారి ప్రసాదరావు గొత్తికోయలకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూలూరుపాడు రేంజ్ పరిధిలోని ఎలకలొడ్డు గ్రామ సమీపంలో ఉన్న గొత్తికోయల నివాసాలకు వెళ్లి వన్యప్రాణుల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఎఫ్ఎస్‌వో మల్లయ్య, హనుమంతు, ఎఫ్‌బీవో కే.విజయలక్ష్మీ, ఎఫ్‌బీ చింత వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి: ఎస్పి





కొత్తగూడెం క్రైం, జూలై 29 - (ప్రభాతవార్త): సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకటాయిల పట్ల కఠినంగా వ్యవహించాలని సూచించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బందికి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు





కొత్తగూడెం క్రైం, జూలై 29 - (ప్రభాతవార్త): జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్‌బస్తీ, రాజీవ్ పార్కు ఎదురుగా ఉన్న ఏరియాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ రోహిత్‌రాజు ఆధ్వర్యంలో ఆంటీనార్కోటిక్ డ్రగ్స్ డాగ్ టీంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలపైన అవగాహన కల్పించారు. అనుమానిత ప్రదేశాలైన కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



ములకలపల్లి, జూలై 29 (ప్రభాతవార్త): ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూపా భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గట్టుగూడెంలో జరిగిన సమావేశంలోనూపా భాస్కర్ పాల్గొని మాట్లాడారు. ముందుగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాయల చంద్రశేఖర్ 50 సంవత్సరాల విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పోరాటం చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1న మండల కేంద్రం ములకలపల్లిలో జరిగే ప్రదర్శనను, ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్స రామకృష్ణ, కణితి వెంకటేశ్వర్లు, గోపాలరావు, సత్యనారాయణ, మల్లేష్, కణితి రాంబాబు, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, సాత్రబోయిన వెంకటేశ్వర్లు, ముత్యం, భిక్షం, ఎస్‌కె ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

ములకలపల్లి, జూలై 29, (ప్రభాతవార్త): అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు పేర్కొన్నారు. హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం వద్ద ఆశాల సమస్యలపై చేపట్టే ధర్నాకి వెళ్ళకుండా అడ్డుకోవడం కోసం సోమవారం ఉదయం సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న నాగలక్ష్మి,



కొండమ్మ, ఈశ్వరమ్మ, పద్మ అనే ఆశా కార్యకర్తలను పోలీస్‌లు అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసిన పోలీస్‌లపై తక్షణమే కేసులు పెట్టాలని, అరెస్టు చేసిన ఆశాలను తోణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు అని చూడకుండా వారిని అరెస్టు చేసి ధర్నాకి వెళ్తే మీపై కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని అన్నారు. ఇటువంటి బెదిరింపులకు భయపడేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు మరో వారం పొడిగింపు

ములకలపల్లి, జూలై 29, (ప్రభాతవార్త): జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మరోవారం రోజులు పొడిగించినట్లు నియోజకవర్గ నాయకులు ఇనుకుర్తి రాము పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తీవ్ర వర్షాలతో సాంకేతిక సమస్యలు ఇబ్బంది పెట్టాయని సభ్యత్వ నమోదు సమయం పెంచాలన్న అభ్యర్థన మేరకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోవారం పెంచినట్లు తెలిపారు.



ఈ విషయాన్ని సోమవారం పార్టీ నాయకులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు టెలికాన్ఫరెన్స్ లో తెలిపారన్నారు. సభ్యత్వ నమోదు చేయించుకోవాలి అనుకునే వారు నియోజకవర్గంలో ఎక్కడి నుండి ఐనా వివరాలు పంపితే సభ్యత్వం చేయబడుతుందన్నారు. ఇందుకోసం 7989197559కు సంప్రదించాలని కోరారు.

# చదువే మనిషిని ఉన్నతస్థాయిలో నిలబెడుతుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై29,ప్రభాతవార్త

చదువే మనిషిని ఉన్నతస్థాయిలో నిలబెడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఇటీవల విడుదలైన తెలంగాణ పాలిసెట్ ఫలితాల్లో స్టేట్ 5వ ర్యాంకు సాధించిన విద్యార్థి ముత్యాల పార్థసారథిని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో చదువు మానవ మనుగడకు ప్రతీక అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రతి నిమిషం విలువైందని విద్యార్థులకు సూచించారు. కాగా స్టేట్ 5వ ర్యాంకు సాధించిన పార్థసారథి తల్లిదండ్రులు గీతావాణి, ప్రవీణ్‌లు స్థానిక యుపిఎస్ గుండ్రాతిమడుగు పాటశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## విద్యాశాఖ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

మరిపెడ,జూలై29,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతు టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 3న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్, ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు జిల్లాకు వచ్చిన నాటి నుండి కార్యాలయం మొత్తం అక్రమాల పుట్టగా మారిందన్నారు. అక్రమ డిప్యూటేషన్లతో పాఠశాలలో ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయులు డిఈవో కార్యాలయంలో చేరి వారి ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌లుగా బోధిస్తున్న వారిని వ్యక్తిగత స్వార్థం కోసం తమ కార్యాలయంలో ఉంచుకొని విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఈవోగా పనిచేస్తున్న పూల్‌చంద్ కాలంలో మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు వెళ్లని కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై రాజకీయ వర్గాలతో బేదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. డిఈవో కార్యాలయం ఎదుట ధర్నా విజయవంతం అయిన తర్వాత మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట దర్నా చేయడం కోసం సంఘం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా డిఈవో, ఎంఈవోలు తమ పనితీరు మార్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, శ్యామ్, మంగు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక ప్రవేశాలు

మరిపెడ,జూలై29,ప్రభాతవార్త



తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల మరిపెడలో డిగ్రీ ప్రథమ సంవత్సరం నందు బిఎస్సి(బి.జెడ్సి), బిఎస్సి(ఎంపిసిఎస్), బికాం(కంప్యూటర్) కోర్సులలో మిగిలిన ఖాళీల భర్తికి ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జలగం సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్మిషన్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు మూడు జీరాక్స్ సెట్లు, ఆధార్‌కార్డు, ఫొటోలు తీసుకరావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9000251788, 9948351138 నెంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని పేద, వెనుకబడిన, గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేల చేయాలి

దుగ్గొండి, జులై 29, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణాసౌకర్యం, మందులు,పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. పిహెచ్ఎన్ మనోజ, హెచ్‌వి సంధ్య, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎం కోమల, విజయలక్ష్మి, సరిత, ఆశా కార్యకర్తలు, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## పాత ప్రతిపాదిక ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలుచేయాలి



బయ్యారం,జూలై29,ప్రభాతవార్త

పాత ప్రతిపాదన ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలు చేయలని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సోమవారం గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పాత నమూనా ప్రకారం ఇల్లందు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా టేకుల పల్లి మండలం రోళ్లపాడు వద్ద 2016న నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ శంకుస్థాపన చేశారని నేటి వరకు తట్ట మట్టి కూడా తీయలేదన్నారు. ప్రాజెక్టు డిజైన్ మార్చి ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం చేస్తూ సత్తుపల్లి, వైరా ప్రాంతాలకు లబ్ధి చేకూరేలా నిర్మాణం సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే రోళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఇల్లందు నియోజకవర్గానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల అనుబంధ ప్రజాసంఘాలతో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగా బయ్యారం పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి కాలువల శాశ్వత మరామత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా బంగారంపై తీసుకున్న రుణాలు కూడా రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, అలువాల వీరయ్య, ఆకుల రాజు, శ్రీనివాస్, రాజన్న, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు జాతీయ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై29,ప్రభాతవార్త

ఐఎఫ్‌టియు జాతీయ జనరల్ కౌన్సిల్ ఆగస్టు 31న మహరాష్ట్ర, పూణేలో జరిగే కార్మిక ఊరేగింపు, సెప్టెంబర్ 1న పూణేలో ఐఎఫ్‌టియు జాతీయ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరల్లి కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో కె.విశ్వనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారాం ప్రాజెక్టు ద్వారా మహబూబాబాద్‌కు సాగునీరు అందించాలన్నారు. బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. కూటీర పరిశ్రమల పైన జిఎస్టిని ఎత్తివేయాలని, చేనేత కార్మికులకు భద్రతతో కూడిన ఉపాధి కల్పించాలని, బిజెపి ప్రభుత్వం 44చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలన్నారు. అసంఘటిత కార్మికులకు రూ.26,500 వేతనాన్ని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె మదార్, నున్న అప్పారావు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఆనాధాశ్రమానికి మతిస్థిమితం లేని వ్యక్తి

-రైల్వేపోలీసుల సమాచారంతో స్పందించిన ఆర్‌కెఫౌండేషన్

మధిర,జూలై29ప్రభాతవార్త



కొద్దిరోజులుగా మధిర పట్టణ ప్రాంతంలో సంచరిస్తూ రైల్వేస్టేషన్‌లో నిద్రిస్తున్న మతిస్థిమితం లేని వ్యక్తి(46)ని పట్టణానికి చెందిన ఆర్‌కెఫౌండేషన్ సంస్థ సోమవారం చేరదీసింది. రైలే జీఆర్‌పి హెచ్‌సి సోపర్లవేణుగోపాల్‌రెడ్డి సిబ్బంది స్టేషన్‌లో నిద్రిస్తున్న ఇతను అనారోగ్యంతో బాదపడుతున్నట్లు గా గుర్తించి ఇతనికి ప్రాధమికచికిత్సతో పాటు సపర్యలు చేసి ఆర్‌కెఫౌండేషన్ బాద్యులు దోర్నాలరామకృష్ణకు విషయాన్ని చేరవేసారు. తక్షణం స్పందించిన రామకృష్ణ మతిస్థిమితం లేని వ్యక్తిని తమ అనాధాశ్రమానికి తీసుకునివెళ్లారు. ఈయనకు సంబందించిన వివరాలు ఏమీ తెలియడం లేదని, ఆయన స్థిమితపడిన తరువాత సమాచారాన్ని సేకరించేందుకు యత్నిస్తామని జీఆర్‌పి హెచ్‌సి తెలిపారు. ఇతని ఫొటోలతో కూడిన సమాచారాన్ని రైల్వేపోలీస్‌సైట్ ద్వారా అన్ని రైల్వేస్టేషన్లకు, పోలీస్‌స్టేషన్లకు సమాచారాన్ని అందించి మిస్సింగ్‌కేసులలో ఇతని ఆచూకీ విషయాన్ని తెలుసుకుంటామని ఆయన తెలిపారు.

## మిత్రుని జ్ఞాపకార్థం అన్నవితరణ



మధిర,జూలై29ప్రభాతవార్త

తమ సహచర మిత్రుడు కుడుములశ్రీనివాసరావు(ఎర్రశ్రీను) తమనుండి దూరమై నాలుగేళ్ళు పూర్తికావడంతో సోమవారం ఆయన 4వవర్ధంతిని పురస్కరించుకుని మిత్రులు పట్టణంలోని శ్రీమృత్యుంజయస్వామివారి ఆలయంలో అన్నవితరణను చేసారు. ఈకార్యక్రమంలో మిత్రులు చెరుపల్లిశ్రీధర్, రావిరాలశశికుమార్, కాలంయుగంధర్, చెరుపల్లిశ్రీహరి, మక్కెనగేశ్వరరావు, తాళ్ళూరిఅప్పారావు, పాగిబాలస్వామి, పసుమర్తిమల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఏఈని వెంటనే బదిలీ చేయాలి

గార్ల, జులై29 ప్రభాతవార్త:

మండలంలో అనవసరమైన విద్యుత్ అంతరాయంతో మండల ప్రజలను అవస్థలు పాలుచేస్తు నాణ్యమైన విద్యుత్ అందించడంలో విఫలమవుతున్న విద్యుత్ ఏఈని వెంటనే బదిలీ చేయాలని గార్లమండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి జిల్లా ఉన్నతాధికారులను సోమవారం ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై ఒకవైపు దోమల బెడదతో విషజ్వరాల భారినపడి మూలుగుతుంటే మరోవైపు కరెంట్ అంతరాయం ఎప్పుడు పోతుందో, ఎందుకు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియక ఆందోళనలో గ్రామాల ప్రజలు మరీ అవస్థలు పడుతు ఏఈపై అసహనం వ్యక్తం చేస్తున్నారని పెర్కొన్నారు. విద్యుత్ సమస్యలపై పలుమార్లు ఏఈకి విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని, మండల పరిధి మర్రిగూడెం గ్రామానికి చెందిన గౌరిదేవి అనే రైతుకు సంబందించిన వ్యవసాయ భావి విద్యుత్ షరఫరాను కారణం లేకుండానే నిలిపివేశారని, ఈవిషయమై ఏఈని అడగగా ఫలితం లేకపోవడంతో ఏడిఈకి విన్నవించగా క్షేత్రస్థాయిలో ఏఈతో కలిసి పరిశీలించి సంబందిత రైతుకు కరెంట్ సరఫరా చేయాలని సూచించగా దానికి సంబందిత సామానులను తెచ్చుకోగా ఇప్పటికి అతిగతి లేదని వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఏంచేయాలో తెలియక రైతు ఆందోళన చెందుతన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్న సంబందిత అధికారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆమే కోరారు.

# పచ్చని చెట్లతోనే ఆరోగ్యం





## ప్రతి ఒక్కరూ సీఅండ్ఎండీని స్ఫూర్తిగా తీసుకోవాలి

### మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 : పచ్చని చెట్లతోనే ఆరోగ్యం అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గని సైట్ ఆఫీసు ఆవరణం లో సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాంనాయక్ జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో దూరదృష్టితో సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ సంస్థ పురోభివృద్ధికి విప్లవాత్మ కమైన ప్రణాళికలకు శ్రీకారం చుట్టి 70 మిలి యన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాని సాధిం చడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో వృక్షాలదే ప్రధాన భూమిక అని అన్నారు. సీఅండ్ఎండీ సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ పర్యటించిన పెద్ద ఎత్తున మొక్కలు నాటుతారని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా గత యేడాది 700 మొక్కలు నాటారని అన్నారు. ఇప్పటి వరకు 19వేల మొక్కలు స్వయంగా నాటి అందరి చేత ఎనలేని ప్రశంసలు అందుకున్నారని, ట్రీమ్యాన్ఆఫ్ తెలంగాణగా పేరు పొందడం అభినందనీయం అన్నారు. తొలుత ఆయన చేతుల మీదుగా సీఅండ్ఎండీ బర్త్‌డే కేక్ కట్ చేసి ఏరియా అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, లక్ష్మీపతిగౌడ్, ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, మధన్‌నాయక్, శ్రీనివాసమూర్తి, అనురాధ, వీరభద్రుడు, షబ్బీరుద్దీన్, కృష్ణమూర్తి, మదార్‌సాహెబ్, సురేష్, సతీష్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మం గళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఆత్మీయ సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 : పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతిపొందిన, ప్రభుత్వ కళాశాలలో పని చేస్తూ లెక్చరర్లుగా రెగ్యూలరైన సందర్భంగా సోమవారం ఉపాధ్యాయులను, లెక్చరర్లకు అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మణుగూరులోని గుట్టమల్లారం అర్బన్ పార్కు నందు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు బూర్గుల శేఖర్, వేర్పుల రవికుమార్, లెక్చరర్లు పెరుమాళ్ల కృష్ణ, బూర్గుల సురేష్, కిరణ్‌లను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు దామల్ల వెంకన్న, రమేష్, సురేష్, నరేష్, రఘు, కిట్టు, స్వరూపా రాణి, జి.వెంకటరత్నం, సతీష్, కల్పన పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో అనుమానితులను ప్రశ్నిస్తున్న పోలీసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలలో సోమవారం పోలీసులు ముమ్మర వాహన తనిఖీలను చేపట్టారు. సీఐ అశోక్‌బాబు ఆదేశాలతో దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాలలో వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అనుమానితులను ప్రశ్నిస్తు న్నారు. ఈ నెల 28 నుంచి ఆగష్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాలలో సందర్భంగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ జరగకుండా శాంతి భద్రతలు కాపాడడంలో దుమ్ముగూడెం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.



దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు గ్రామాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో ఎవరైనా అనుమానితులు సంచరించినట్లు కనపడితే దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించాలని సీఐ అశోక్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు చర్ల రోడ్డులోని నన్నపనేని పాఠశాల నందు పునరావాసకేంద్రాన్ని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే డా.తెల్లం చరవాణి ద్వారా వరద నిర్వాసితులతో మాట్లాడారు. భోజనం, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉన్నా, వసతి సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయా అని ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, బత్తుల శ్రీను, ఒగ్గే రమణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




### మణుగూరు సీఐ సతీష్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 : ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలో సైబర్ క్రైమ్, కొత్త చట్టాలు, డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులకు చెప్పరాదని, మెస్సేజ్‌లు, ఓటీపీలు, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగూల్ పే, ఫోన్‌పే, కేవైసీతోపాటు లోన్ యాప్‌ల పేరుతో వచ్చే మెస్సేజ్‌లకు స్పందించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ యాత్ర జయప్రదం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :



కోల్ బ్లాక్‌ల వేలాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ యాత్ర జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో సింగరేణి పరిరక్షణ యాత్ర ప్రచార పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆగస్టు 3న మణుగూరు పట్టణాలో యాత్ర ప్రవేశిస్తుందని అంబేద్కర్ సెంటర్‌లో బహిరంగ సభ ఉంటుందని పెద్ద ఎత్తున కార్మిక వర్గం, ప్రజా సంఘాలు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగా, సదానందం, వెంకటేశ్వర్లు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడుదాం..!



**తెలంగాణ సాయుధ పోరాటమే మా మార్గం**

**భూస్వామ్య విధానం రద్దు కావాలి**

**దున్నేవానికి భూమి దక్కాలి**

**దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమేల నాగిరెడ్డిల సంస్మరణ సభలో వక్తలు**

**కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త:**

భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కొరకు పోరాడాలని భూస్వామ్య విధానం రద్దు, దున్నేవాడికి భూమి దక్కాలి అనే డిమాండ్స్‌తో యుసిసిఆర్ఐ ఎంఎల్ గ్రామీణ పేదల సంఘం ఏర్పాటు వాదులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమేల నాగిరెడ్డిల సంస్మరణ సభ ఘనంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. ఈ సభకు హాజరు అయిన నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సభను ప్రారంభించారు. భారతదేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ పాలకులతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయి అనుకున్న పేదలకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఆగిపోయిందని, 10ఏళ్లలో సాధించేందేమి లేదన్నారు. మాట ఇవ్వడం తప్ప అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ భిన్నమైన పాలన ఇస్తామని చెప్పి దొందు దొందుగానే పాలన చేస్తున్నారన్నారు. పోడు భూముల సమస్యలు, ఇళ్ల స్థలాల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతుంటే పోలీస్ స్టేషన్‌లో బందిస్తున్నారని కోర్టు ఆదేశాలను సైతం పోలీసులు, రెవిన్యూ అధికారులు లెక్కచేయడం లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు పోలీసులు కొమ్ముకాస్తూ మా నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని, ఇంటిపన్నులున్నా, ఆధారాలు ఉన్నా, కరెంట్, నీళ్లు, రోడ్లు సౌకర్యాలు మెరుగుపర్చడం లేదన్నారు. చట్టాలు డబ్బున్నవారికి చుట్టాలుగా పనిచేస్తున్నాయని అన్నారు. మేం మా వద్ద నివశిస్తున్న జనాభా వద్ద లక్షల్లో వసూల్ చేసిన మాట నిజమే దానికి చట్టాన్ని గౌరవించని మీలాంటి రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులే కారణమని అన్నారు. వందల ఎకరాల భూముల్ని పేదలకు పంచిన చరిత్ర మా పార్టీకి ఉందని వారు అన్నారు. ఏళ్ల నుండి ఆ గుడిసెల్లో కారు చీకట్లో, త్రాగునీళ్లు లేక పాములతో, తేళ్లతో, విష సర్పాలతో జీవితం గడుపుతున్నా మీకు పట్టింపు లేదని, గత 10ఏళ్లుగా జనాల గొంతు తడపడం కోసం కారు చీకట్లు తొలగించడం కోసం, రహదారుల కోసం, విద్యకోసం, వైద్యం కోసం కోట్లు ఖర్చుపెట్టామని, నాటి నుంచి నేటి వరకు మా పాలన మేము చేసుకుంటున్నాం కాబట్టే అంత ఖర్చు అయిందని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మాకు డబ్బులు వసూల్ చేయాల్సిన అవసరం లేదని, మా పార్టీ చరిత్ర ఏ ఒక్క పేదవాడికి అన్యాయం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా వినోభవకాలనీలో వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ కల్లి ఎర్రబాబు యుసిసిఆర్ఐ పార్టీ నాయకులు అధ్యక్షత వహించగా ఈ సభలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డా.జతిన్‌కుమార్, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి, గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు పడిగా ఎర్రయ్య, యసిసిఆర్ఐ రాష్ట్ర నాయకులు పోలెబోయిన ముత్తయ్య, ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య, ఐసిఎఫ్ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతరెడ్డి, గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కత్తి రామచంద్రయ్య, ఓపిడిఆర్ ఖమ్మం జిల్లా కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర కార్యదర్శి కల్తి లెనిన్‌లు పాల్గొన్నారు. నవోదయ కళాకారులచే విప్లవ జేపే గీతాలు, నాటికలు, పల్లె సుద్దులు నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంస్మరణ సభను విజయవంతం చేశారు.



# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

**- పార్కిన్సన్స్ వింతజబ్బుతో ఐదేళ్లుగా సహజీవనం**

**- ఆపరేషన్‌కు రూ.19 లక్షలు అవుతుందన్న వైద్యులు**

**- భారంగా మారిన కుటుంబ పోషణ కోసం**

**- దాతలు సాయం చేస్తే బ్రతికే అవకాశం**

**పాల్వంచ, జూలై 29 – ప్రభాతవార్త:**

"ఆ కుటుంబంలో ఎప్పుడు చిరునవ్వు... సంతోషాలే వెల్లి విరిసేవి... ఇద్దరు పిల్లలతో భార్యాభర్తలులిద్దరూ ఎంతో ఆనందంగా ఉండే వారు... భర్త వెల్డింగ్ షాపు నడుపుకుంటూ కుటుంబ పోషణ చేసేవారు. పిల్లల ఆలనా పాలనా వారి అవసరాలు తీర్చడంతో పాటు కుటుంబ అవసరాల కోసం ఆయనే కష్టపడి సంపాదించేవారు. ఎప్పుడూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గడిచిన కుటుంబం ఇప్పుడు దయనీయ స్థితికి చేరుకుంది. కుటుంబ పోషణ మరింత భారమైంది... ఏం చేయాలో తెలియని స్థితి. అసలు తనకు ఏమైందో కూడా తెలియదు... ఎప్పుడూ చలాకీగా, అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. కాళ్లు చేతులు పనిచేయకుండా అయిపోయాయి... ఎలాంటి చెడు అలవాట్లు కూడా లేని తనకు ఇదేంది వింతరోగం వచ్చిందంటూ అందరూ కుదేలయ్యారు.. తీరా వైద్యులు పరీక్షించిన తర్వాత తెలిసిన విషయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది... "పార్కిన్సన్" అనే కొత్త వ్యాధికి తాను గురైనట్లు తెలిసిన తర్వాత ఏం చేయాలో తెలియదు, ఎలా, తమ పరిస్థితి ఏంటి... అసలు కుటుంబ పోషణ ఎలా అనుకొని బాధ పడుతుంటే సుఖంతోనే కాదు.. కష్టంలో కూడా తాను తోడుగా ఉంటానంటూ భార్య కుటుంబ పోషనకు నడుం బిగించింది. ముందుకొచ్చి నిలబడింది. కష్టాన్ని సైతం ఎదురించాలని అనుకున్నారు కానీ వచ్చిన జబ్బును నయం చేయాలంటే రూ.19 లక్షలు ఖచ్చితంగా కావాల్సిందే అని తెలియడంతో ఆందోళనలో పడ్డారు. భార్య షాపులో పనిచేసి తీసుకొచ్చే డబ్బులు ఆయన మెడిసిన్‌లకు కూడా సరిపోవడం లేదు. ఇక కుటుంబ పోషణ కూడా అంతంత మాత్రంగానే ఉంది. మంచానపడ్డ భర్త, కుమారుడు, కుమార్తెను పోషించి బతుకుబండిని లాగాలంటే ఆమె ఎంతో ఇబ్బంది పడుతోంది. ఎవరైనా దాతలు మా స్థితిని చూసి జాలి పడతారేమో, ఏ దేవుడైనా కరుణించి తమకు సాయం చేస్తారో అంటూ వేడుకుంటున్నారు.



**- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు...**

పాల్వంచ పట్టణంలోని తెలంగాణ నగర్‌కు చెందిన బొల్లెద్దు కిషోర్ అనే వ్యక్తి వృత్తిరీత్యా వెల్డింగ్ షాపు పని చేసుకుంటూ జీవిస్తుండేవారు. ఇతనికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. ఇతని భార్య ప్రస్తుతం షాపులో పనిచేస్తూ వీరిని సాదుతోంది. ఈ బొల్లెద్దు కిషోర్‌కు ఐదేళ్ల క్రితం ఉన్నట్టుండి కాళ్లు, చేతులు సరిగా పనిచేయకపోవడంతో ఖమ్మం, హైదరాబాద్‌లోని పలు హాస్పిటల్స్‌కు తిప్పారు. కానీ చాలా చోట్ల అసలు వ్యాధి ఏంటో కూడా బయట పడలేదు. చివరికి హైదరాబాద్ సిటీ న్యూరో హాస్పిటల్‌లో పార్కిన్సన్స్ వ్యాధి అని బయట పెట్టారు. ఈ వ్యాధికి చికిత్స చేయాలంటే గుండెలో ఒక యంత్రం అమర్చి దాని నుంచి మెదడు నరాలకు అను సంధానం చేస్తే అప్పుడు కాళ్లు చేతులు సరిగా పనిచేస్తా యని చెప్పారు. ఈ ట్రీట్‌మెంట్‌కు రూ.19 లక్షలు అవుతాయి అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో భార్య పనిచేస్తే ఇదనదరు పిల్లలు, భర్త బతుకుతున్నారు. ప్రస్తుతం మందులు వాడా నికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ కుటుంబ పెద్ద ఇలా కావడంతో చాలా ఇబ్బంది పడుతు న్నారు. వైద్యం కోసం ప్రభుత్వం, పెద్దలు, దాతలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దాత లు ఎవరైనా సాయం చేయాలంటే బి.కిషోర్ – ఫోన్‌పే నంబర్ 9848433009కు పంపించాలని, మీరు పంపించే సాయం తన జీవితాన్ని, తన కుటుంబాన్ని బతికిస్తుందని బాధితుడితో పాటు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



# ఇన్ఫినిక్స్‌కు ఎస్బిఐటి విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యావిభాగం, జులై 29, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఎస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన ఇన్ఫినిక్స్‌కు తమ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థినులు మనీషాయాదవ్, రమ్యశ్రీ ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం కేవలం భద్రతను మాత్రమే కాకుండా బాధ్యతని కలిగిస్తుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. హైద్రాబాద్‌లో నిర్వహించిన ఈ నియామక పరీక్షలలో వివిధ కళాశాల విద్యార్థులు హాజరయ్యారని, నాలుగు దశలలో నిర్వహించిన పరీక్షలలో తమ విద్యార్థులు ప్రతిభను కనబరిచారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.ధాత్రి తెలిపారు. ఇన్ఫినెన్స్ సంస్థలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెబలప్ ఉద్యోగానికి గాను వీరికి వార్షిక ఆదాయంగా 4.5లక్షలు అందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, వైఎస్ ప్రిన్సిపల్ అమిత్‌బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, టిపిఓయన్ సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలకు ఘన సన్మానం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గ్రానైట్ ఆసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావును ఖమ్మం గ్రానైట్స్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం ఆసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించబడటం సంతోషకరం అన్నారు. రాయల అండదండలు గ్రానైట్ రంగానికి ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారు, ఏ.నరేందర్, అసోసియేషన్ అధ్యక్షులు కిషన్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జానీ, నాయకులు వెంపటి ఉపేందర్, బండి కృష్ణారావు, బుర్ల కృష్ణ, ఎస్కే రహీం, నవీన్, కత్రం శేషగిరి, ఇనుగుర్తి శంకరాచారి, నరసింహారావు, శ్రీకాంత్, భద్రం వీరితో పాటు మరో నలుగురు ఈసీ సభ్యులు పాల్గొన్నారు.






## బియ్యం వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామంలోని ఎల్లయ్య, దుర్గ దంపతులకు దివ్యాంగురాలైన కూతురు వీరి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నే రవి, సాగర్ యాదవ్‌లు ఆధ్వర్యంలో బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని సాయినగర్‌లో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. తొలుత సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, విజయ, ఆశా కార్యకర్తలు శైలజా, భవానీ, స్రవంతి, లక్ష్మీ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు బస్ పాస్ మేళా

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :*

ఈ నెల 30న మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు రాయితీ బస్ పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.శ్యాంసుందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ నందు ఉదయం 10 గంటలకు బస్ పాస్‌మేళా నిర్వహించనున్నట్లు, రాయితీ బస్ పాస్ కావాల్సిన వారు సదరం సర్టిఫికేట్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతోపాటు ఒక పాస్ ఫోటో వెంట తీసుకునివచ్చి రూ.50 చెల్లించి బస్ పాస్ తీసుకోవచ్చు అని ఆయన తెలిపారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

చనిపోయిన తల్లిదండ్రులకు కొడుకులు తలకొరివి పెట్టి పొన్నామి నరకం నుంచి తప్పిస్తారని హిందు శాస్త్రాలు చెబుతుండగా నేటి తరంలో తన తండ్రికి తనయని తలకొరివి పెట్టిన సంఘటన సోమవారం అనంతరంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే కరకగూడెం మండలం అనంతారం గ్రామానికి చెందిన కాంపాటి మల్లయ్య (70) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించాడు.ఆయనకు ఇద్దరు కూతుళ్లు ఉండటంతో తన తండ్రికి తామే తలకొరివి పెడతామని తమ తండ్రి పాడె తామే మోస్తామని ముందుకు వచ్చారు.సోమవారం ఆయన పార్థివ దేహాన్ని స్మశాన వాటికలో తన తండ్రికి శిరీష తలకొరివి పెట్టిన సంఘటన చూపరులను కంటతడి పెట్టించటంతోపాటు శభాష్ అనిపించున్నారు..



### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగికి

# విశ్వ విఖ్యాత గౌతమి బంగారు నంది పురస్కారం

*కాటారం, జూలై 29, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగి కవి రచయిత గాయకులు సాహితీ వేత్త శ్రీ పుల్లూరి నాగేశ్వర్‌కి విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ సేవా సమితి మంత్రపురి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారము భాగ్యనగరం వేదికగా శ్రీ త్యాగరాజ గాన సభ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కళాక్షేత్రంలో కళా సాహితీ విద్య వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న మహానుభావులను గుర్తించి జాతీయ స్థాయిలో విశ్వ విఖ్యాత బంగారు నది, మయూర, ఐకాన్ కీర్తి పురస్కారాలు-2024 ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సత్ కార్యక్రమంలో భాగంగా పుల్లూరి నాగేశ్వర్‌ని కళా సాహితీ రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి విశ్వ విఖ్యాత గౌతమి బంగారు నంది, పురస్కార రాజపత్రం శాలువాతో ఘనంగా సత్కరించి పురస్కారం అందజేశారు. ఈ సత్ కార్యక్రమంలో యస్ వి ఆర్ డిజిటల్ ఫోటోగ్రఫీ అధినేత వెల్పుల వెంకటేష్, శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ నిర్వాహక అధ్యక్షులు ఆకుల విద్యాసాగర్ గురూజీ, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ, కవి, రచయిత మాడుగుల భాస్కర శర్మ, కవి విమర్శకులు వైరాగ్యం ప్రభాకర్, గోల్డ్ మెన్ సోదరులు ప్రముఖ వ్యాపార వేత్త కొత్త శ్రీనివాస్, ప్రముఖ పర్యావరణ వేత్తలు పిట్టల దొరబాబు, బుల్లితెర నటి హంస, మన మంథని యూట్యూబ్ ఛానెల్ నిర్వాహకులు అవధానుల ప్రసాద్‌తో పాటు తదితరులు ప్రముఖులు చేతుల మీదుగా విశిష్టమైన శ్రీ గౌతమేశ్వర జాతీయ నంది పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని కవి పుల్లూరి నాగేశ్వర్ తెలియజేస్తూ సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సేవాలల్ సేవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

*చిట్యాల, జూలై 29, ప్రభాతవార్త*



ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆగస్టు 9న నిర్వహించనున్న సేవాలల్‌సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు లావుడ్య రాజునాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఎస్ఐ శ్రావణ్ కుమార్, శ్యాఖాన్‌లు ఆవిష్కరించారు. ఆదివాసి గిరిజనుల హక్కుల సాధన కోసం నిర్వహించే మహాసభకు ఆదివాసి, గిరిజనుల హక్కుల సాధన కోసం నిర్వహించే హహాసభకు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ధరావాత్ శారదబాయి, జిల్లా ప్రధానకార్యదర్శి గుగులోత్ బాలు నాయక్, ఉపాధ్యక్షుడు ధరావత్ రాజు, మహిళ మండల అధ్యక్షురాలు పార్వతీ భాయ్ సమ్మయ్య నాయక్, రాకేష్ నాయక్, పూర్ణ కవిత మొగిలి, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## అడుగడుగునా పోలీసుల తనిఖీలు

*కాటారం, జూలై 29, ప్రభాతవార్త*



మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు అడుగడుగునా విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. కాటారం మండలకేంద్రంలో కాటారం సిఐ నాగార్జునరావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిచే వచ్చిపోయే వాహనాలను నిలువరించి వారి వివరాలను కనుక్కోవడంతోపాటు వాహనాల యొక్క సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల వద్ద నుండి వివరాలు సేకరించి ప్రశ్నించి వదిలేశారు. గ్రామాలలో మావోయిస్టు కదలికలు ఏర్పడితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## సామాన్యులకో న్యాయం...కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకో న్యాయమా..?

### -మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ

### అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ

*కాళేశ్వరం, జూలై 29, ప్రభాతవార్త*



దక్షిణ కాశీగా పేరు గాంచిన కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో సామాన్యులకు ఒన్యాయం, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు మరో న్యాయమా అన్నట్లుగా ఉందని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భాస్కర్ వెంకటరమణ అన్నారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సహ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర నేతలు కలిసి కాళేశ్వరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంలో జరిగిన ప్రోటోకాల్ వివాదం చిలికి చిలికి గాలివానలాగా మారుతుంది. కాళేశ్వరం దేవస్థానం అధికారులు మార్గదర్శకాలను పాటించకుండా వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ జరిపించాలని భాస్కర్ వెంకటరమణ డిమాండ్ చేశారు. అందుకు బాధ్యులైన వారిపై సత్వరమే చర్యలు చేపట్టాలని, మరోసారి ఆలయంలో ప్రోటోకాల్ వివాదాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కాళేశ్వర దేవస్థానం గర్భ గుడిలోకి ఎవరైనా లుంగీ పంచపైనే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవాలి. కానీ, శుక్రవారం రోజున కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు మాత్రం షర్ట్, పాయింట్లపై వెళ్లి దర్శనం చేసుకోవడం ఎంత వరకు సమంజసమని వెంకటరమణ ప్రశ్నించారు. సామాన్య భక్తులకు ఒకలా, రాజకీయ నాయకులకు మరో విధంగా దర్శనం చేపించడం ఎంత వరకు సబబు అని అన్నారు. కాళేశ్వరం దేవస్థానంలో మార్గదర్శకాలను పాటించని అధికారులపై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, ముఖ్యమంత్రి కార్యాలయంకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే దేవాదాయ కమిషనర్ పూర్తిస్థాయి విచారణ జరిపి, కాళేశ్వరం దేవస్థానం ఈవో, సూపరింటెండెంట్, ఇతర అధికారుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ డిమాండ్ చేశారు.

## వార్తకు స్పందన

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




హనుమకొండ ఆర్టీసి బస్టాండ్! లేక వందుల దొడ్డా? అన్న ప్రభాతవార్త పత్రికలో సోమవారం వెలువడిన కథనానికి స్పందించిన ఆర్టీసి అధికారులు హుటాహుటిన హన్మకొండ బస్టాండ్‌లోని బురదమయమై ఉన్న ప్రాంతాన్ని జెసిబితో బురదను తొలగించి సన్నకంకర, మట్టి పోసి రోలర్‌తో పూర్తిగా చదును చేసి బాగు చేశారు. అధికారులు బస్టాండ్‌ను బాగు చేయించడంతో ప్రజలు ప్రయాణికులు, వరంగల్ 2 డిపోకి వెళ్లే బస్సులు డ్రైవర్లు కండక్టర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసి అధికారులు బురదమయమైన బస్టాండ్‌ను బాగు చేయడంతో ప్రయాణికులు బస్సు డ్రైవర్లు కండక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

# భగీరథ గుంతలు..పూడ్చేదెన్నడో!

-దోమలకు ఆవాసాలుగా నీటిగుంతలు
-అధ్వాన్న రహదారి..నిలుస్తున్న వర్షంనీరు
-ఎల్‌బిఎస్ నగర్‌లో ప్రజల అవస్థలు

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఇల్లెందు పట్టణంలోని వార్డులలో మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తీసిన గుంతలు అధ్వాన్నంగా తయారయ్యాయి. పైప్‌లైన్‌లు వేసిన అనంతరం తాత్కాలికంగా మట్టితో పూడ్చి వదిలేశారు.. పనులు పూర్తై నెలలు గడుస్తున్నా నేటికీ తవ్విన పైప్‌లైన్ గుంతలకు సంబంధించి శాశ్వత మరమ్మత్తు పనులు చేయాల్సి ఉన్నా నేటికీ పట్టించుకోక పోవడంతో పైప్‌లైన్ కోసం తవ్విన ప్రాంతామంతా గుంతలమయంగా తయారైంది. ఇటీవల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పైప్‌లైన్‌ల కోసం తవ్విన ప్రాంతాలంతా గుంతలుగా మారి వాటిలో నీళ్ల నిలిచి చిత్తడిగా మారుతున్నాయి. అంతేకాదు ఈ నిలిచిన నీరు దోమలకు ఆవాసాలుగా మారుతుండటం గమనార్హం. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో పట్టణవాసులు అల్లాడుతున్న క్రమంలో ఎక్కడ పడితే అక్కడ నీరు



నిలిచిఉండటం అందులో దోమలు ఆవాసాలుగా ఏర్పాటు చేసుకుంటుండటంతో దోమల వ్యాప్తి తీవ్రంగా పెరిగిపోతుందని ప్రజలు వాపోతున్నారు. అంతే కాకుండా వార్డులో రహదారుల పరిస్థితి అధ్వానంగా మారడంతో వర్షంనీరంతా రహదారిపైనే నిలుస్తుంది. ముఖ్యంగా వార్డులోని చిక్కుల బజారు ప్రాంతంలోని వినాయకుడి స్టేజి ఎదురుగా సంవత్సరాల తరబడి రహదారి అధ్వాన్నంగా తయారైంది. గుంతలమయంగా ఉన్న రహధారిలో నిత్యం నీరునిలవడం వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బంది కరంగా మారుతోంది. ఒకవైపు గుంతల్లో నీరునిలిచి దోమల వ్యాప్తి పెరుగుతుండటం మరోవైపు



పురపాలక అధికారులు దోమల నివారణకు ఫాగింగ్ సైతం చేపట్టకపోవడంతో బస్తీవాసులు దోమలతో సావాసం చేయాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. బస్తీ పక్కనే బుగ్గవాగు సైతం ఉండటం ఆ ప్రాంత ప్రజలకు శాపంగా మారిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్తీలో గుంతల రహదారికి మోక్షం కలిగించడంతోపాటు మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తవ్విన ప్రాంతాలలో శాశ్వత మరమ్మత్తులు చేయించాలని బస్తీవాసులు పేర్కొంటున్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివరణకు ఫాగింగ్ చేయించాలని కోరుతున్నారు.

# సింగరేణి పరిరక్షణకై సిపిఎం బస్సుయాత్ర

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం పాటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ గోదావరి పరివాహక ప్రాంతాలలోని సింగరేణి వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో బస్సు యాత్రను నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. సోమవారం స్థానిక ఏలూరి భవన్‌లో ఏర్పాటు చేసిన సిపిఎం, ప్రజాసంఘాల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 29 నుంచి ఆగష్టు 5వ తేదీ వరకు సింగరేణి ప్రాంతాలలో బొగ్గుగనుల వేలానికి వ్యతిరేకంగా బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి పరిరక్షణ యాత్ర విజయవంతం కోసం ఇల్లెందు మండల కేంద్రంలో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని, సింగరేణి కార్మికుల సొంతింటి కలను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సింగరేణి పర్మినెంట్ ఉద్యోగులకు కోల్‌ఇండియా తరహాలో ఇన్‌కంట్యాక్స్ స్కీంను అమలు చేయాలని తదితర డిమాండ్లపై బస్సు యాత్రను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర భాజపా ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ సింగరేణి సంస్థను దారాదత్తం చేసేందుకు చేస్తున్న కుట్రలను విరమించుకోవలన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలను చేపట్టిన వెంటనే హైదరాబాద్ కేంద్రంగా బొగ్గుగనుల వేలంను చేపట్టారని దానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి




విక్రమార్క వినతి పత్రంతో మిన్నకున్నారని ఆరోపించారు. ఆగష్టు 4వ తేదీన ఉదయం 10గంటలకు కొత్తబస్టాండ్ వద్ద బస్సు సభను ఏర్పాటు చేయనన్నట్లు తెలిపారు. ఈ సభకు సంఘటిత, అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైబున్నీసా, అబ్దుల్‌నబీ, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, సుల్తానా, వెంకటమ్మ, కే.నాగరాజు, రాజమొగిలి, రాజు, నాగమణి, కోటమ్మ, సుజాత, అభిమన్యు, సత్యనారాయణ కోరి, కౌసల్య, వెంకన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): మొక్కలను నాటి భావితరాలకు కాలుష్యరహిత పర్యావరణాన్ని అందిద్దామని ఇల్లెందు పీఏసీఎస్ ఛైర్మన్ మెట్టెల రామకృష్ణ,సొసైటీ సీఈవో గజేంద్రుల హరిప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో బాగంగా కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలోనే కాకుండా



ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించినట్లైతే జీవకోటికి కాలుష్యరహిత ప్రాణవాయువును అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఫలితంగా పర్యావరణ సమతుల్యతకు సహకరించినవాళ్లమైతామని పేర్కొన్నారు. అతివృష్టి, అనావృష్టి వల్ల రైతాంగం అతలాకుతలం అవుతుందని ఈ సమస్య నుంచి బయటపడాలంటే విరివిగా అడవులను రక్షించుకోవడంతో పాటుగా అడవుల పరిరక్షణకు మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జీఎం

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త): సంస్థ సీఎండీ ఎన్.బలరాం జన్మదినం పురస్కరించుకుని టేకులపల్లి హైటెక్ కాలనీలో ఏరియా జీఎం జాన్.ఆనంద్ మొక్కలను నాటారు. సోమవారం సంస్థ ఛైర్మన్ బలరాం సింగరేణి సంస్థను దేశంలోనే అగ్రగామి ‌గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. సంస్థ సీఎండీగా బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాలో లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని అధిగమించడంలో సీఎండీ కృషి ఎంతోఉందన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు ఉద్యోగుల రక్షణకు పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నారని అన్నారు. సింగరేణి కార్మికులతో పాటుగా ఒప్పంద కార్మికులకు సైతం నూతన ప్రమాధభీమా సౌకర్యాన్ని కల్పించేందుకు బ్యాంకు అధికారులతో మాట్లాడి భీమా సౌకర్యాన్నికల్పిస్తున్నారని పేర్కొన్నారు. వన ప్రేమికుడిగా ఆయనకు పర్యావరణంపై ఉన్న శ్రద్ధతో 19వేల మొక్కలను స్వయంగా నాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌరభ్ సుమన్, పీవో



ఇంజినీర్ శివశంకర్, ఏజీఎం(ఫారెస్ట్రీ) హరినారాయణ, డీవైపీఎం కృష్ణ, వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచి ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి వైద్యశాల డీవైసీఎంవోకు ఏఐటీయూసీ సన్మానం



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): సింగరేణి ఇల్లెందు ఏరియా ప్రధాన వైద్యశాల డీవైసీఎంవోగా బాధ్యతలు చేపట్టిన వైద్యుడు నరసింహారావును ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. సోమవారం వైద్యశాలలో డీవైసీఎంవో నరసింహారావును ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు రాజారామ్ శాలువాతో సన్మానించి అనంతరం ఏరియా వైద్యశాలలో నెలకొని ఉన్న సమస్యలను వివరించారు. స్పందించిన డీవైసీఎంవో సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సహాయకార్యదర్శి గడదాసు నాగేశ్వర్‌రావు, జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, జీఎం ఆఫీస్ పిట్ సహాయ కార్యదర్శి అజ్మారా కిషోర్, హాస్పిటల్ పిట్ కార్యదర్శి అనిత, షేక్ చాంద్‌పాషా, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గ్రామీణ ఉత్తమ డాక్‌సేవక్‌గా సుభాష్

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఉత్తమ డాక్‌సేవక్‌గా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఇల్లెందు మండలం కొమరారం బ్రాంచి పోస్ట్‌మాస్టర్ అనుగోజు సుభాష్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఛీఫ్‌పోస్ట్ మాస్టర్ జనరల్ పి.వి.ఎస్.రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర గ్రామీణ ఉత్తమ డాక్‌సేవక్‌గా అవార్డును అందుకున్నారు. గత సంవత్సరంలో పీవోఎస్‌బీ కేటగిరీలో సర్కిల్ లేవల్లో ద్వితీయ స్థానాన్ని అందుకోవడం జరిగింది. అవార్డు అందుకున్న పోస్ట్ మాస్టర్ అనుగోజ్ సుభాష్‌ను కార్యాలయ సిబ్బంది,స్నేహితులు అభినందించి శుభాకంక్షలను తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను అందుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పోస్టాఫీస్ సేవలను మరింత అందించాలని ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు.

# దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ



టేకులపల్లి(ఇల్లెందు టౌన్), (ప్రభాతవార్త): టేకులపల్లిలో వికలాంగులకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.దేవేందర్ గౌడ్ ఉచిత బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. సోమవారం టేకులపల్లిలో ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం 30 మందికి ఉచిత బస్‌పాస్‌లను అధికారులు పంపిణీ చేసి మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్టీసీ అందిస్తున్న ఉచిత బస్ ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్సులలో ప్రయాణించే దివ్యాంగులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బస్సపాస్‌ల ఇంఛార్జీ విసనపల్లి శామ్యూల్ పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వాహణపై దృష్టి సారించాలి

*చెన్నారావుపేట, జులై 29, ప్రభాతవార్త*

చదువులతో పాటు పాఠశాల నిర్వాహకులు పారిశుద్ధ్య నివారణపై దృష్టి సారించాలని హెల్త్ సూపర్వైజర్ రామ్యేల్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. పాఠశాలలోని పరిసర ప్రాంతాలను అలాగే వంటశాల,మరుగుదొడ్లు వంటి వాటిని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్లు రామ్యేల్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో మంచిదన్నారు.అలాగే పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్అసిస్టెంట్ సురేందర్, ప్రిన్సిపాల్ కరుణాకర్రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, కృష్ణమోహన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో అసెంబ్లీని జయప్రదం చేయాలి



*మహబూబాబాద్,జూలై29,ప్రభాతవార్త*

తెలంగాణరాష్ట్ర బడ్జెట్ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని కోరుతూ ఈ నెల 31న తలపెట్టిన ఛలో అసెంబ్లీని జయప్రదం చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్లో కేవలం 7.31శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయిచాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ను ప్రకటించి చట్టబద్ధత కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలన్నారు. పిడిఎస్యు, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట సతీష్, సంతోష్, ప్రణయ్, అఖిల్, రాజేష్, జైపాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులపై చిన్నచూపు తగదు

*నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులను చిన్నచూపు చూడటం జరుగుతుందని నర్సంపేట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షుడు చిలువేరు శంకర్ అన్నారు.ఐఏస్ స్మితా సబర్వాల్ అధికారి వికలాంగులను కించ పరిచే విధంగా మాట్లాడుతూ ఒక ప్రభుత్వ అధికారి వికలాంగుల మనోభావాలె దెబ్బతినేలా చేశారన్నారు.వికలాంగులకు రిజర్వేషన్ అవసరమా, మహృదయలు దెబ్బతిని విధంగా మాట్లాడం కార్యెక్ట్ కాదన్నారు.అధికారంలోకి ఉన్న ప్రతి ఒక్కరూ నోటికి వచ్చినట్లు మాట్లడం బాగా అలవాటు అయిందన్నారు.ఇంతకు ముందు రాజ్యాన్ని పరిపాలించే న్యాయకుడు మారుగుజ్జులని మాట్లాడినన్నారు.మా దివ్యంగులలో ఎందరో మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, లెక్చర్లు ప్రతి రంగంలో వికలాంగులు ఉన్నారన్నారు.మాకు శక్తి సామార్థ్యాలు కలిగినవారన్నారు.మాలో ధైర్యం కలిగివారం,మేము అన్ని రంగాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు.వెంటనే స్మిత సభర్వాల్ ఆఫీసర్ క్షమాపణ చెప్పాలన్నారు.ఎవ్వరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో 30లక్షల జనాభా మాది వికలాంగుల ఓట్లతో రాజ్యాంగ నిపుణులు మాట్లాడారు.మానసిక,పుట్టకతో అంగవైకల్యం కలవారన్నారు.ముగా, చెవిటి, కండ్లులేని వారు,కృష్టు వారు 20రకాల వికలాంగులు ఉన్నారన్నారు.వెంటనే సరియైన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.ప్రతి నెల పించన్లు 1వ తేదీన విడుదల చేయాలన్నారు.అన్ని పథకాలు మొదలు వికలాంగులకు అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

## సాహితీవేత్త నారాయణ రెడ్డి జయంతి వేడుకలు

*చెన్నారావుపేట, జులై 29,ప్రభాతవార్త*

చెన్నారావుపేట కస్తూరిభా బాలికల విద్యాలయం నందు సాహితీవేత్త జ్ఞానపీఠ అవార్డు గ్రహీత దివంగత సింగిరెడ్డి నారాయణ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.నారాయణ రెడ్డి 93వ జయంతి అలాగే బోనాలు వేడుకలను పురస్కరించుకోని పాఠశాలలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.ఇందులో భాగంగా సి.నారాయణ రెడ్డి గురించి చిన్న సందేశాన్ని ఇచ్చారు.10వ తరగతి నుండి సుష్మ సి.నారాయణ రెడ్డిపై ఉపన్యాసం, శ్రావ్య సౌమ్య కవితలు చెప్పారు.

## బదిలీ అయిన ఉద్యోగికి సన్మానం



*అశ్వారావుపేట టౌన్, జూలై 29 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తూ బదిలీ అయిన ఉద్యోగికి సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. అశ్వారావుపేట, వినాయకపురం ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశ్వారావుపేట1 ఉప కేంద్రంలో ఎంపిహెచ్ఎ ఫిమేల్గా పనిచేస్తున్న చిలకమ్మ ఖమ్మం జిల్లా వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ కాబడ్డారు. గత 16 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పనిచేస్తూ బదిలీ అవుతున్న ఆమెను తోటి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇంతకాలం ఓ కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి పనిచేస్తున్నామని ఆమె బదిలీ బాధగా ఉందని పలువురు ఆశాలు అన్నారు. అనంతరం చిలకమ్మ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాల సాధనలో మీ అందరి సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటి హెల్త్ ఆఫీసర్ జయశ్రీ, సూపర్వైజర్ శ్రీనివాస్, హెచ్ఎ ప్రసాద్, గోపాల్, ఆశాలు పావని, అన్నపూర్ణ, రమాదేవి, స్రవంతి, మంగ, దుర్గ, రాములమ్మ, భూదేవి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అనంతారం గ్రామంలో 30 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. భారీ వర్షాల కారణంగా అనంతారం గ్రామంలో ముంపుకు గురైన కుటుంబాలను టిడిపి నాయకులు పరామర్శించి వారికి బియ్యం, కూరగాయలుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర, మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉప్పల బ్రహ్మేందరరావు, బాణోత్ కిషోర్, నునావత్ సోమరాజు, రాంబాబు, ముత్యా, బొడ్డపాటి ఉదయ్ కుమార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు వద్ద హెచ్చరిక బోర్డు ఏదీ..?

### పట్టించుకోని బల్దియా అధికారులు, సిబ్బంది



*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన వర్షాలకు వరంగల్ చిన్న వడ్డేపల్లి చెరువు నిండుకుండలా ఉంది. భారీ వర్షాలు పడినపుడు లేదా పడుతున్నపుడు చెరువులో దిగడం చేపల వేట నిషేధమని నగర పాలక సంస్థ యంత్రాంగం హెచ్చరిక బోర్డు ఏర్పాటు లేదు. నామమాత్రంగా హెచ్చరిక బ్యానర్ కట్టడం వల్ల అది కాస్తా గాలికి కొట్టుకుని పోవడమో, లేదా గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారో అని స్థానికులు చెబుతున్నారు. హెచ్చరికకు విరుద్ధంగా కొంతమంది పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా నిత్యం చేపలు పడుతూ చెరువు ఒడ్డునే ప్రమాదకరంగా సంచరిస్తున్నారు. నగర పాలక సంస్థ తాత్కలిక పనులకు స్వస్తి చెప్పి వర్షాకాలంలో వరద ఎక్కువగా వచ్చినపుడు అక్కడ శాశ్వత బోర్డును కానీ ప్రత్యేకంగా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేస్తే బాగుటుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల పర్యవేక్షణతో పాటు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటేనే ఎటువంటి నష్టం జరగకుండా ఉంటుందని ప్రజలు అంటున్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## వరద బాధితులకు కాంగ్రెస్ వితరణ

*అశ్వారావుపేట రూరల్:ప్రభాతవార్త*

మండలంలో ఇటీవల సంభవించిన వరదల్లో సర్వం కోల్పోయిన అభాగ్యులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వితరణ అందించారు. మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి ల నేతృత వ్ంలో కొత్తూరు,గుమ్మడవల్లి గ్రామాల్లో 70మంది కుటుంబాలకు పైగా బాధితులకు బియ్యం, కూరగాయలు, తదితర నిత్యావరస వస్తువులు పంచిపెట్టారు. పెదవాగు ప్రాజెక్ట్ తెగిపోవడంతో ఇందులో చాలా నష్టం సంభవించింది. ఈ కార్యక్రమంలో నాయకులు కో ఆప్షన్ సభ్యులు పాషా, సత్యవరపు బాలయ్య, కోడూరి శ్రీనివాసరావు, సింహాచలం, భూక్యా ప్రసాద్, బద్దె చిట్టియ్య, జీవన్రావు, మునిరాజు, మెకానిక్ వెంకన్న, యూత్నాయకులు ఆకిరిపల్లి రాంబాబు, వల్లెపు సురేష్, గండికోట రాంబాబు, దేరంగుల సోమయ్య, తమ్మిశెట్టి శ్రీను, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు అండగా కాంగ్రెస్ నాయకులు



*అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:*

మండలంలోని గుమ్మడవల్లి కట్టతెగి ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్న బాదిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. పార్టీ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరిలు సోమవారం గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో పర్యటించి దాదాపు 70 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కె పాషా, సత్యవరపు బాలయ్య, కొడూరి శ్రీనివాసరావు, భూక్యా ప్రసాద్, జీవన్రావు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆశాకార్యకర్తల అరెస్టులకు ఖండన

*అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:*



తమ సమస్యలు పరిష్కరించాలని ఆశాలు రాష్ట్రస్థాయి అధికారుల వద్దకు వెళ్తుంటే పోలీస్లు ఆశా కార్యకర్తల ఇళ్ళపై ఎగబడి అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. సోమవారం అశ్వారావుపేటలో పోలీస్లు పలువురు ఆశాలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందని చెబుతున్న పాలకులకు ఆశాల సమస్యలపై అనేక వినతులు ఇచ్చినా అసెంబ్లీలో ప్రస్తావించలేదన్నారు. అందుకు గాను కమీషనర్ ఆఫీస్కు వెళ్తున్న ఆశాలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# ఐటీ కమిషనర్ జీవన్‌లాల్ పుట్టినరోజు వేడుకలు

కారేపల్లి, జూలై 29, (ప్రభాతవార్త) : సమాజంలో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గిరిజన సాంప్రదాయాల ఔన్నత్యాన్ని చాటుతూ సేవలందిస్తున్న వ్యక్తి జీవన్‌లాల్ అని జీవన్‌లాల్ యువసేన నాయకులు అజ్మీర వీరన్న అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తనయుడు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ పుట్టినరోజు వేడుకలు వారి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. తమ నాయకుడు లావుడ్యా జీవన్‌లాల్ మార్గంలో ప్రజాసేవే పరమావధిగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తామని, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పలువురు బాధితులు అవసరం నిమిత్తం రక్తం దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్న విషాన్ని దృష్టిలో పెట్టుకొని



అభిమానులు 20మంది రక్తదానం చేసి తమ ఔన్నత్యం చాటుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ.... ఉద్యోగ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూనే సమాజం అభివృద్ధిలో జీవన్‌లాల్ సేవా దృక్పదం ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి అభిమానులు అజ్మీర వీరన్న, మూడ్ మోహన్, బత్తుల శ్రీనివాస్, వాంకుడోత్



నరేష్, భూక్యా రాంకిషోర్‌నాయక్, గుగులోత్ హారు, బానోత్ మంగీలాల్ నాయక్, భూక్యా రాంకి, వాంకుడోత్ కరణ్‌సింగ్, బానోత్ హనుమ, పప్పుల నిర్మల, భూక్యా చాందని, ఆంగోత్ మాత్య, బానోత్ చక్రం, సింగర్ నాగేంద్రబాబు, వాంకుడోత్ విజయ్, ధరావత్ హిరలాల్, ఆంగోత్ కుమార్, జగన్, తక్కెళ్ళపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, జూలై 29,, (ప్రభాతవార్త) : బాధజత కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని వితరణగా జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ అందజేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ఆదెర్ల నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. దశదినకర్మలో భాగంగా తన వంతు అరకింట బియ్యాన్ని అందజేసి ఆ కుటుంబనానికి బాసటగా నిలిచారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆ కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లా ఖాన్, ఆదేర్ల హరి, ఎర్రగడ్డి ఉపేందర్, సాయి, వినిత్, దామర్ల నాగి, అబ్దుల్ వాహెబ్, బాల తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో పడకేసిన పారిశుద్ధ్యం

## కమీషనర్, చైరనమన్‌లకు నెలనెలా వేతనం-పారిశుద్ధ్యం కార్మికులకు ఆరు నెలలైనా వేతనాలు ఇవ్వరు

### సిపిఐనాయకులు బొంతు రాంబాబు

వైరా,జూలై29,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకేసి ప్రధాన రహదారులపై మురుగు నీరు ప్రవహించినా అధికారులు స్పందించడం లేదని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయంలో జరిగిన సుందరయ్యనగర్ శాఖ సభ్యులు సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలలు అయినా వేతనాలు రాక ఉత్సాహంగా పనిచేయడం లేదని, పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించే రూ.7వేల నుంచి రూ.8వేలు కూడా నెలనెలా ఇవ్వకపోతే కార్మికులు కుటుంబాల



జీవన పరిస్థితి దయనీయం అన్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు ఎందరు ఆ పనిలో ఉండే సంఖ్య ఎంత, కూడా స్పష్టత లేదని అన్నారు. వైరాలో ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారిపై మురుగు నీరు ప్రవహించిన అధికారులు స్పందించడం లేదని అన్నారు. అదే రహదారిపై రాష్ట్ర మంత్రులు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో చెట్లు తొలగించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ కాల్వల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్త అడ్డుపడి నీరు ఇళ్ళల్లోకి వస్తుందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన చేతి గ్లౌసులు, బూట్లు, డ్రస్, ఇతర మెటీరియల్ అందించి పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి పారిశుద్ధ్యంపై కమీషనర్, చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్‌రావు, శాఖా కార్యదర్శులు మందడపు రామారావు, తోట కృష్ణవేణి, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, కురుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాదరావు, రుద్రాక్షల నర్సింహాచారి, వడ్లమూడి మధు, సామినేని నర్సింహారావు, కంసాని మల్లికాంబ, వేదగిరి కళావతి, మాదినేని రజిని, ముగ్గు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభ కనబరిచిన ముగ్గురు కానిస్టేబుల్‌లకు సన్మానం



కారేపల్లి, జూలై 29, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన హాఫ్ మారదాన్ పరుగు పందెంలో కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుల్ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సోమవారం కానిస్టేబుల్ సీతారాములు, వెంకన్న, రమేష్‌లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాం ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ శారీరకంగా దృఢంగా ఉన్న ఈ కానిస్టేబుల్‌లను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎన్ రాజారాం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (పేరు), వైరా నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు దారావతన వినోద్‌కుమార్, జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు గుగులోత్ భీముడు నాయక్, నాగులు నాయక్, భీమలపహాడ్ మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, షేక్ తోహీద్, చందర్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులను ఖండించండి

వరంగల్ క్రైమ్, జూలై 29, (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని నెలకు 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని జులై 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే ప్రభుత్వం ఒక్క రోజు ముందుగానే వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేయడం జరిగింది. ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయం అని సిఐటియు జిల్లా కమిటీ ఖండించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి, ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఆశ వర్కర్లను వారి సమస్యలను పరిష్కరించకుండా ముందస్తు అరెస్టు చేయడం అనేది అన్యాయయం అన్నారు. జిల్లాలో ప్రారంభం నుండి ఇప్పటికి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందరు రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడము ఆన్లైన్ పనిచేయం ద్వారా వర్కర్స్‌కు బీపీ షుగర్ థైరాడు తదితర వ్యాధులతో ఇబ్బందులు



పడుతున్న ప్రభుత్వము నస్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు వివరిస్తున్నారు అన్నారు. వీటితోపాటు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిసుతన్నారు. కరోనా మాహమ్మారి కాలంలోఏ కరోనాకు భయపడకుండా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు కూడా ప్రకటించారు. అన్ని పనులు నిర్వహిస్తున్న ఇంతటి సినియార్టీ సేవలందిస్తున్న ఆశా వర్కర్ల ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారికి కనీస వేతనాలు అమలు కావడం లేదు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే ఆశా వర్కర్లును పట్టించుకోకుండా ఇదే విధానాలను అవలంబించింది. ఆశా వర్కర్లకు కనీస పని భద్రత కరువైంది. పట్టించుకునే పరిస్థితి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున దర్నాలు పోరాటాలు చేసిన ఫలితం కానరావడం లేదు అని అన్నారు. ప్రభుత్వం ఆశాల వర్కర్లకు అనేక హామీలు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల వర్కర్లకు అనేక హామీలు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం అన్యాయం అన్నారు. ఇప్పిటికే సర్వీస్‌లో ఉండి సీనియర్లుగా ఉంటూ సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఆశాలకిస్తున్న పారితోషకాలకు నెలకు 18 వేల రూపాయలు పెంచి ఫిక్స్‌ఉ వేతనం నిర్ణయించాలన్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాల నుండి కనీస వేతనాలు అమలు కాక దుర్భరమైన జీవితాలు గడిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈ ఎస్ఐపిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆశాలకు నష్టం కలిగించే పనులు రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం గతంలో ఇచ్చిన హామీలను ఇన్సూరెన్స్ 50 లక్షలు ఇవ్వాలని మట్టి ఖర్చులు 50 వేల రూపాయలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐయిదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తక్షణమే ఇచ్చిన హామీలను అమలుపర్చాలని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఇంకా ఆందోళనను ఉదృతం చేస్తామని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఎంజిఎం సెంటర్ ఎం.అనిత, మరియారాణి, పద్మ, కవిత, సంధ్య, నాగమణి, గౌస్యా, సోనీ, అనిత, పోచమ్మ మైదానం సెంటర్ మమత గీత జ్యోతి శోభ తదితరులు ఉన్నారు.

## కోనా కార్పస్ మొక్కలతో ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం

*తల్లాడ, జులై 29, ప్రభాతవార్త*



కోనా కార్పస్ మొక్కలతో ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తల్లాడ పంచాయితీ ఈఓ కృష్ణారావు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తల్లాడ పట్టణంతో పాటు పల్లె ప్రకృతి వనంలో ఉన్న హాని తలపెట్టే కోనా కార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో ఆక్సిజన్ అందించే మొక్కలు వేప, పూలు, పండ్ల మొక్కలను నాటిస్తామని తెలిపారు. తల్లాడ డివైడర్ చుట్టూ కూడా మంచి మొక్కలను వేయించనున్నట్లు, అలాగే పారిశుద్ధ్య కార్యక్రమాల మెరుగు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## జక్కంపూడి కుటుంబానికి పరామర్శల వెల్లువ

### - పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి, తాతా, కోమటి





*తల్లాడ, జులై 29, ప్రభాతవార్త*

రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన జక్కంపూడి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, తానా మహాసభల మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్ జక్కంపూడి కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాను తానా మహాసభల అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తన ఆహ్వానం మేరకు జక్కంపూడి కృష్ణమూర్తి మహాసభలకు వచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అమెరికాలో ఉన్నంత కాలం అందిరితో కలుపుగోలుగా ఉన్నారని, ఆయన కుమారులు కిషోర్, రాము, సోదరుడు జక్కంపూడి చంద్రశేఖర్ కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



కృష్ణమూర్తి కూడా రాము కూడా తానా మహాసభల సభ్యుడిగా వ్యవహరించారని కోమటి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయ వాది కాటంనేని రమేష్, టిఎన్‌జీయూస్ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, సామినేని రమేష్, సంక్రాంతి భాస్కరరావు, దీవెల బాబు, సామినేని రామప్పారావు, డాక్టర్ రామకృష్ణ తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ తాతా పరామర్శ....



బీఆర్ఎస్ ఎమ్మెల్సి తాతా మధుసూధన్ సోమవారం సాయంత్రం జక్కంపూడి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. జక్కంపూడితో ఉన్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, వీరమోహన్‌రెడ్డి, వెంకటలాల్, శ్రీను, సామినేని రమేష్ తదితరులున్నారు.

## పైప్‌లైన్ లీకేజీలు పట్టించుకునే వారే లేరా..?

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని దేశాయిపేట ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా ప్రధాన పైప్‌లైన్ పగలడం వల్ల రహదారి మొత్తం నీటితో నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లీకేజీలు అవుతున్న చోట్ల రహదారిపై పాకురు పట్టి ధ్వంసం కావడంతో వాహనదారులు జారి పడుతున్నారని, లీకేజీ కారణంగా చాలా వరకు మంచినీరు వృథాగా డ్రైనేజీలోకి పోతుందని ఇప్పటికైనా సంబంధితాధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కల్లూరు మండలంలో విద్యుత్ శాఖ పొలం బాట



*కల్లూరు, జులై 29, ప్రభాతవార్త*

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం కల్లూరు మండలంలో పొలం బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని కల్లూరు, పెద్దకోరుకొండి, బత్తులపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. వారు వినియోగదారులతో కలిసి సమీప గ్రామాలలో విద్యుత్ పొదుపు, వినియోగం, అప్రమత్తత, కెపాసిటర్లు, సమస్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. రైతుల నుంచి పలు సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజనల్ అధికారి ఎల్. రాములు, ఏడిఈ యాదగిరి, గణేష్, తిరుపతయ్యతో పాటు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



*వేంసూరు, జూలై 29, ప్రభాతవార్త:*

ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సత్తుపల్లిలో జరిగిన ఉపాధి హామీ కూలల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు నెలలు గడిచినా ఉపాధి కూలీలకు రావాల్సిన సుమారు పది వారాల బిల్లులు ఇంత వరకు చెల్లించలేదని, కూలీ డబ్బులు రాక నానా ఇబ్బందులు పడుతున్నారని వారికి రావాల్సిన బిల్లులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి ఈ పథకం లేకుండా చేయడం కోసం కుట్రలు చేస్తుందని అన్నారు. బడ్జెట్‌లో ప్రతి ఏటా కోత పెడుతూ ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కోట్లాది మంది కూలీల పొట్ట కొట్టేందుకు మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. చట్టంలో చె ప్పిన ఏ అంశమూ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రమేష్, ప్రసాద్, సత్యనారాయణ, లాల్, మహమ్మద్, వెంకట్ ప్రసాద్, రంజాన్ భీ, రాంబాబు, హమీద్, శ్రీనివాసరావు, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో షాపులకు టెండర్ల ఆహ్వానం: డిఎం రాజ్యలక్ష్మీ

*సత్తుపల్లి, జూలై 29, ప్రభాతవార్త:*



సత్తుపల్లి డిపో పరిధిలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, విఎం బంజర బస్టాండ్లలో ఖాళీగా ఉన్న షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇట్టి టెంబర్లు సత్తుపల్లి బస్టాండ్‌లో 8 షాపులు, అశ్వారావుపేట బస్ స్టాండ్‌లో 5 షాపులు, విఎం బంజర బస్టాండ్‌లో 03 షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. వీరిలో కొన్ని మాన్యువల్ టెండర్లు కొన్ని, ఈ టెండర్లు, ఆక్షన్ టె ండర్లు ఉన్నాయని తెలపారు. టెండర్లలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు జూలై 23 నుండి ఆగస్టు 7వ తేదీ వరకు టెండర్లలో పాల్గొన్నవచ్చని తెలిపారు. టెండర్లకు ఆఖరు గడువు తేదీ ఆగస్టు 8వ తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. వివరాలకు సత్తుపల్లి డిపోలోని సూపరింటెండెంట్‌ను సంప్రదింవచ్చని తెలిపారు. అలాగే 9347528329,6303561217 నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## తుమ్మలను కలిసిన మార్కెట్ కమిటి చైర్‌పర్సన్



*కల్లూరు, జులై 29, ప్రభాతవార్త*

కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరులుగా ఉంటూ, పార్టీ అభివృద్ధి కి విశేషమైన కృషిచేసిన వారికి తప్పనిసరిగా పదవులు వస్తాయని కల్లూరు, పెనుబల్లి మండలాలకు అనుసంధానంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఉంటూ రెండు మండలాలలో అభివృద్ధి పథకాలను రైతులకు అందించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగం ప్రభాకర్, ప్రముఖులు తదితరులున్నారు.

## దామోదర్ రెడ్డి మృతి పట్ల సంతాపం

*కల్లూరు, జులై 29, ప్రభాతవార్త*



గతంలో కల్లూరు ఏఓగా విధులు నిర్వర్తించిన తిప్పారెడ్డి దామోదర్‌రెడ్డి ఆదివారం అర్ధరాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. కల్లూరు ఏఓగా పది సంవత్సరాలు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన దామోదర్‌రెడ్డి కల్లూరు మండల రైతులు, ప్రజల ముఖ్యంగా కౌలు రైతుల మన్ననలు పొందారు. ఆయన మృతి పట్ల కల్లూరు మండల వాసులు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దామోదర్‌రెడ్డి అంతిమయాత్ర నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఖానాపురంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కొర్లగూడెం గ్రామాన్ని సందర్శించిన కేంద్ర పరిశీలకులు



*కల్లూరు, జులై 29, ప్రభాతవార్త*

కొర్లగూడెం గ్రామాన్ని సోమవారం కేంద్ర పరిశీలకులు మౌలిక వసతుల పరిశీలన నిమిత్తం సందర్శించారు. గ్రామంలో రహదారులు, మంచినీరు, డ్రైనేజీ, డ్వాక్రా పథకాలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, పంచాయితీరాజ్ వ్యవస్థ, రెవన్యూ ధరణి, న్యాయ వ్యవస్థ, ఫ్రీ బస్, విజయ డెయిరీ, విద్య, వైదయం, ఆరోగ్యం తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్న వివరాలను వారు పరిశీలించనున్నారు. వీరంతా ఐదు రోజుల పాటు గ్రామంలో ఉండి పలు అంశాలపై, పలు అభివృద్ధి పథకాలు ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందుతున్న తీరును పూర్తి స్థాయిలో పరిశీలంచనున్నట్లు అధికారులు వెల్లడించారు. సందర్శించిన వారిలో పరిశీలకులు సాహిల్, భువనేష్ పాండే, సందీప్ ఠాకూర్, రోహిత్, గౌశేన్, వికాస్ కుమార్, అసిస్టెంట్ సెక్షన్ అధికారులు, గ్రామీణ ప్రాంత స్టడీ టూర్ అధికారులు పాల్గొంటున్నారు. వారి వెంట తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఐకెపి ఏపిఎం వెంకట రామారావు, ఎంపిఓ సురేష్‌కుమార్, ఈజీఎస్ ఏపిఓ హేమమాలినితో పాటు పలు శాఖల అధికారులున్నారు.

# అసంఘటితరంగం కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి

## -ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్

*నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

అసంఘటితరంగం కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాలుగవ మహసభ సోమవారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ లోని మాదాసి శ్రీను ప్రాంగణం నందు జరిగింది. తొలుత స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి భవన నిర్మాణ కార్మికులు బయలుదేరి పిఎస్ఆర్ సెంటర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్‌టియు జిందాబాద్, భవన నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పధకాలను అందచేయాలని వారు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ మహసభలను పురస్కరించుకుని సభా ప్రాంగణం వద్ద ఐఎఫ్‌టియు అరుణ పతాకాన్ని సంఘం మండల అధ్యక్షుడు షేక్.యాకూబ్‌హుస్సేన్



ఎగురవేసారు. అనంతరం జరిగిన మహసభలో ముఖ్యఅతిధి జి.రామయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం కార్మికవర్గం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెట్టిందని ఆయన విమర్శించారు. దేశంలో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ కార్మికులను కట్టుబానిసలుగా తయారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య, ఐఎప్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ అసంఘటితరంగ కార్మికులు ఐక్య ఉద్యమాలు చేపట్టడం ద్వారానే కార్మికుల హక్కులు సాధించుకోవచ్చునని వారు చెప్పారు. సభ



అనంతరం, 9మందితో కూడిన మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ అధ్యక్షుడుగా షేక్.యాకూబ్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ పిచ్చయ్య, ఉపాధ్యక్షులుగా దాసరి వంశీ, కోశాధికారిగా నవీలే శ్రీనివాసులు, సహయ కార్యదర్శిగా సట్టు శ్రీను, అయిదుగురు కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గోసు పుల్లయ్య, పేరబోయిన వెంకన్న, నాయకులు శీలం లెనిన్, రాజపుత్ర జనార్ధన్‌సింగ్, లక్కం మంగయ్య, సిఐఐఎంఎల్ మాస్‌లైన్ నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు కర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# గ్రీవెన్స్‌డే కార్యక్రమం ద్వారా బాధితుల సమస్యల పరిష్కారం

## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



*కొత్తగూడెం క్రైం, జూలై 29 - ప్రభాతవార్త:*

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎస్పీ కార్యాలయంలో వివిధ రకాల సమస్యలతో వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అదికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. సోమవారం ఈ కార్యక్రమంలో మొత్తం ఐదుగురు బాధితులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుసుకున్నారు. ఇందులో ముగ్గురు బాధితులు తమ భూమిని వేరే వ్యక్తులు ఆక్రమించారని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఒక మహిళా తన భర్త బాగా తాగి వచ్చి ఇంట్లో అందరిపై దాడి చేస్తున్నాడని, పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తికి ఎక్కువ మొత్తంలో బంగారాన్ని తక్కువ రేటుకు ఇస్తానని



మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకొని నకిలీ బంగారం ఇచ్చి చీటింగ్ చేశాడని ఫిర్యాదు చేశారు. ఈ ఐదుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.


# అధ్వానంగా ముచ్చర్ల ఏన్కూరు ప్రధాన రహదారి



*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూర్ మండలానికి వెళ్ళే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది.రోడ్డుపై అధ్వానంగా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సత్వరమే ఈ రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు,ప్రజలు సోమవారం కోరారు.వర్షాకాలం కావడంతో గుంతల నిండా నీళ్ళు చేరి గుంతల లోతు తెలియకపోవడంతో ప్రమాదాలకు గురౌతున్నట్లు వారు వాపోయారు.

# మండలంలో ఆశాజనకంగా పత్తి పంట



*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యాప్తంగా పత్తి పంట ఆశాజనకంగా ఉంది.సోమవారం పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు క్షేత్రస్దాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.పంట దిగుబడుల కోసం అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. గతంలో కంటే ఈ ఏడాది అధిక దిగుబడులు సాధించాలని దృఢ సంకల్పంతో రైతులు ఉన్నారు.వర్షం తగ్గితే ఎరువులు వాడుకుంటామని రైతులు ఈ సందర్భంగా తెలిపారు.

# ట్రాన్స్‌కో అధికారుల పొలం బాట



*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బిఎస్ బంజర గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు విద్యుత్ వినియోగం, భద్రతపై కొత్తలింగాల ఏడిఈ వైవీ ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు అవగాహన కల్పించారు.అదే విధంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.విద్యుత్ సమస్యలను అన్నదాతలను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ ఆదా అందరి బాధ్యత అన్నారు.కెపాసిటర్ల వాడకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.వ్యవసాయ మోటరు కు కెపాసిటర్‌ను అమర్చుకోవడం లాభాదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలోసిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# దూప్‌సింగ్ రిలీవ్

*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విస్తరణాధికారిగా సుదీర్ఘకాలం పనిచేసిన బానోత్ దూప్‌సింగ్ సోమవారం రిలీవ్ అయ్యారు. సాధారణ బదిలీలో భాగంగా తిరుమలాయపాలెం యుజీపీహెచ్‌సికి వెలుతున్న నేపథ్యంలో ఇక్కడ రిలీవ్ అయ్యారు.కామేపల్లి పీహెచ్‌సి కేంద్రంగా మండలంలో సుమారు 10ఏళ్ళు పాటు బాధ్యతగా సమర్దవంతంగా విధులు నిర్వహించి రోగులు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు.మంగళవారం తిరుమలాయపాలెంలో దూప్‌సింగ్ జాయిన్ కానున్నారు.డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ఈవో దూప్‌సింగ్‌ను రిలీవ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన సేవలను డాక్టర్ చందన, సిబ్బంది, గ్రామస్తులు, మండల వాసులు ప్రశంసించారు.



# మాలోత్ తేజనాయక్ మృతి తీరని లోటు

*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్ తండ్రి మాలోత్ తేజనాయక్ మృతి తీరని లోటని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధారావత్ రాంజీనాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్‌నాయక్, గుగులోత్ గోపినాయక్, రాములు, బోడ రాంజీ నాయక్ అన్నారు.సోమవారం బర్లగూడెం గ్రామంలో నిర్వహించిన తేజ నాయక్ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ నాయకులు లక్ష్మణ్, బానోతు మహేష్ నివాళులర్పించారు.



# ఇటుక బట్టీలతో కోతకు గురవుతున్న వైరా తీరం

**-రహదారులకు ప్రమాదకరంగా మారుతున్న వైనం**

**-నిబందనలు పట్టని అధికారులు**

**గృహనిర్మాణావసరాలకోసం ఉపయోగిస్తున్న ఇటుకల తయారీకి సంబందించి మండలంలో వైరానదీ తీరప్రాంతంలో విచ్చల విడిగా ఏర్పాటుచేసిన ఇటుక తయారీ బట్టీలు నదితీరానికి ప్రమాదకరంగా మారుతున్నాయి. మధిరనుండి నందిగామ వైపుకు వెళ్ళే రహదారికి సమీపంలో కొనసాగుతున్న ఈబట్టీలతో తీరం కోతకు గురై రహదారి భద్రతకు ముప్పుగా మారాయి. నిబంధనలకు విరుద్దంగా చేపడుతున్న ఈవ్యవహారాలపై అధికారులు పట్టించుకున్న దాఖలాలు మృగ్యంగా మారాయి.**



**మధిర, జూలై 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సిరిపురం, రాయపట్నం, మడుపల్లి గ్రామాల మీదుగా ప్రవహిస్తున్నవైరానది తీరప్రాంతాలలో గడిచిన కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఇటుకబట్టీల తయారీకి సంబందించి ఏర్పాటుచేస్తున్న బట్టీలు పర్యావరణానికి ఇటు నదీతీరానికి ఇబ్బందులుకలుగచేస్తున్నాయి. ప్రధానంగా నదీపరివాహకంగా ఉన్న సరిహద్దులోని పంటపొలాలను లీజుకు తీసుకుని కొనసాగిస్తున్న ఈపనులతో గట్టుప్రాంతాలలో భారీఎత్తున గుంటలు ఏర్పడడంతో పాటు నదీపరివాహక ప్రాంతాలు వెడల్పుగా మారుతున్నాయి. పలుగ్రామాలలో నదీతీరం కు సమీపం నుండి ప్రధాన ఆర్అండ్‌బి రహదారులు ఉండడంతో ఈకోతల కారణంగా ఈరహదారులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. మధిర మీదుగా రాయపట్నం వెళ్ళు రహదారి వెంట చేపడుతున్న బట్టీల తయారీ ఇందుకు నిదర్శనంగా కనిపిస్తుంది. పూర్తిస్థాయిలో నదిలోనే ఏర్పాటుచేసిన బట్టీలతో కేవలం 5నుండి 10మీటర్ల నిడివితో రహదారి ఉండడంతో వర్షాకాలంలో ఈరహదారి తీరప్రాంతాలు తరచుగా వరదనీటితో మునిగిపోతుండడంతో పాటు పంటపొలాలు నీటమునిగి రైతాంగం నష్టపోయిన సంఘటనలు అనేకం. గతేడాది రాయపట్నం శివారు ప్రాంతంలో వరద ఉధృతికి ఆర్అండ్‌బి రహదారి కుంగిపోయి కూలిపోవడం, ఈప్రమాదం వాహనాలు తిరగని సమయంలో జరగడంతో పెనుప్రమాదం తప్పిన సంగతి తెలిసిందే. అయితే సిరిపురం గ్రామశివారులోని బ్రిడ్జికి వెంబడిగా నదీతీరం వెంట కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ముందస్తు అంచనాలతో నిర్మాణాలు చేపట్టిన బ్రిడ్జిలకు సమీపంలో ఈబట్టీలు ఏర్పాటుచేస్తుండడంతో బ్రిడ్జిల మనుగడకు ప్రమాదం పొంచిఉందనేది పలువురు ఇంజనీరింగ్ అధికారులు అభిప్రాయపడడం గమనార్హం. ప్రధానంగా నది ప్రవాహం అధికంగా ఉండే ప్రాంతాలైన మలుపుల వద్దనే వీటిని చేపడుతుండడం ప్రమాదాలకు సంకేతంగా మారుతున్నదని తెలుస్తున్నది.

**నిబంధనలకు విరుద్దంగా అనుమతులు :**

కాగా నిబంధనల మేరకు వ్యవసాయానికి పనికిరాని భూములలో, గ్రామానికి కిలోమీటర్, నదీతీరానికి వందనుండి రెండువందల మీటర్ల దూరంగా బట్టీలను ఏర్పాటుచేయాల్సి ఉండగా ఇందుకు విరుద్దంగా వీటి నిర్వహణ కొనసాగడం గమనార్హం. గ్రామపంచాయితీ, మున్సిపాలిటీ నుండి ముందుస్తు అనుమతితో రెవెన్యూశాఖ నిబందనలకు లోబడి శిస్తురూపంలో చెల్లింపులు చేసి కొనసాగాల్సి ఉండగా, కొంతమంది ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు మామూళ్ళరూపంలో వచ్చే రూకలకు కక్కుర్తిపడుతూ నిబందనలను తుంగలోతొక్కుతున్నారని విమర్శలు వినవస్తున్నాయి. పంచాయితీలకు ఆదాయాలు రాకుండా, నిబంధనలకు విరుద్దంగా కొనసాగుతూ ప్రమాదాలకు మూలంగా మారుతున్న ఈవ్యవహారాలపై పరిశీలనను నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అక్రమంగా ఇసుకను వాడుకుంటున్న సిమెంట్‌బట్టీలు :**

ఇదే క్రమంలో ఇటీవలి విరివిగా ఏర్పాటుచేస్తున్న సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాలు కూడా వైరా ఏరు సమీపంలోనే ఉండడం, వీరు సమీపంలోని ఇసుకను అక్రమంగా వాడుకుంటున్నా ఎటువంటి చర్యలు తీసుకునే యంత్రాంగం లేకపోవడం గమనార్హం. నెలకు వందలకు పైగా క్యూబిక్‌మీటర్ల ఇసుకను ఈఇటుకబట్టీలు అక్రమంగా వాడుకుంటున్నాయన్న అధారాలు కనిపిస్తున్నా వీటిపై కనీసం పర్యవేక్షణా దృష్టిని కూడా అధికారులు కేంద్రీకరించకపోవడం కంచేచేనుమేస్తుందా అన్న చందంగా ఇసుక అక్రమదారులకు అవకాశం కల్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఢిల్లీకి చేరిన భద్రాచలం గోదావరి వరదల లొల్లి

**-పార్లమెంట్‌లో గళం విప్పిన ఎంపీ బలరాంనాయక్**

**-అయోధ్య మాదిరిగానే భద్రాద్రికి నిధులు కేటాయించాలని వినతి**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద సంబవించిన గోదావరి జలప్రళయం ప్రస్తావన ఢిల్లీకు చేరింది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ చట్టసభ సమావేశాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ గోదావరి వరదల వలన ప్రభావితమైన ప్రజల ఆవేదనను ఢిల్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ ... భద్రాచలం పుణ్యక్షేత్రం దేశవ్యాప్తంగా పేరుగావించిన క్షేత్రమని, తానీషా ప్రభుత్వం ఉన్న సమయంలో నిర్మించిన ఈ క్షేత్రం దక్షిణ అయోధ్యగా, తెలంగాణకు తలమానికంగా విరాజిల్లుతోందని, ప్రస్తుతం గోదావరి వరదల కారణంగా భద్రాచలం చుట్టూ గల 25 కిలోమీటర్ల మేర పరిసర ప్రాంత గ్రామాలు, ఆదివాసీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీసారని, పిల్లజెల్లాతో నానా అవస్థలు పడ్డారని వాపోయారు. వరదల సమయంలో మూడు రోజులు నిద్రాహారాలు మాని నరకయాతన పడ్డారని, వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైద్య, భోజనం, వసతి సౌకర్యాలు కల్పించి రక్షించారని వ్యాఖ్యానించారు. గోదావరి పరివాహక ప్రాంత 25 కిలోమీటర్ల ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అయోధ్య అభివృద్ధికి ఏ విధంగా అయితే వేలకోట్లు నిధులు మంజూరు చేశారో, అదేవిధంగా దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం అభివృద్ధికి కూడా రెండు నుంచి మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కరకట్టను నిర్మించి ప్రజలను కాపాడాలని వేడుకున్నారు.

దీంతో పార్లమెంట్ చట్టసభ సమావేశాల్లో తన గళం విప్పి భద్రాచలం నియోజకవర్గంలోని గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను ఆవేదనను ప్రస్తావించిన పోరిక బలరాంనాయక్‌కు భద్రాద్రి వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. వామపక్ష పార్టీలు సైతం ఎంపీ బలరాంనాయక్ కోరినట్లుగా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి భద్రాచలం ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోదావరి జలప్రళయం నుంచి రక్షించేందుకు శాశ్వత ప్రణాళికలు రూపొందించి కాపాడాలని కోరుతున్నారు.

# సింగరేణి కాంట్రాక్టు వర్కర్ల వేతనం పెంపుపై అసెంబ్లీలో చర్చించాలి

**పినపాక ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రం అందజేసిన ఐఎఫ్‌టీయూ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :**

సింగరేణి కాంట్రాక్టు వర్కర్ల వేతనం పెంపు, సంక్షేమంపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం హైద్రాబాద్ న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు.

అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయంతో కాంట్రాక్టు వర్కర్ల సమస్యలు, వేతనం పెంపు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించినట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాషా తెలిపారు.

# వృద్ద దంపతుల ఆత్మహత్య

**వ్యవసాయ బావిలో దూకి భార్య చెట్టుకు ఉరివేసుకుని భర్త**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 :**



మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మండలంలోని పగిడేరు ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న కాసరబాద రామచంద్రయ్య(80), సరోజనమ్మ(70) అనే వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆ గ్రామ సమీపంలో వ్యవసాయ బావిలో సరోజనమ్మ దూకి, రామచంద్రయ్య పగిడేరు గొల్ల కొత్తూరు గ్రామంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాసరబాద రామచంద్రయ్య, సరోజనమ్మ దంపతులు వృద్ధప్యం కారణంగా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులు ఇద్దరూ కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు అందరూ చుట్టుపక్కల వెతుకగా గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో సరోజనమ్మ మృతదేహం కనిపించిందని, పగిడేరు గొల్లకొత్తరు గ్రామసమీపంలో మామిడి చెట్టుకు రామచంద్రయ్య ఉరివేసుకుని వేలాడు కనిపించాడని అన్నారు. అనారోగ్యంతోపాటు షుగర్ తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డారని మృతుల కుమారుడి ఫిర్యాదు మేరకు మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.